## వాలంటీర్లకు వందనంలో ప్రసన్న



**ఇందుకూరుపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త** మండలంలోని కొత్తూరు పాఠశాల నందు వాలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోవూరు ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగా ఉత్తమ వాలంటీర్లకు పురస్కారాలు అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇళ్ళ పట్టాలను, శాశ్వత భూ హక్కు పట్టాలను అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాబోవు ఎన్నికలు పేదలకు పెత్తం దార్లకు జరుగుతుందని పేదల ప్రభుత్వం రాబోతుందని అన్నారు. అన్ని పార్టీలు మూకుమ్మడిగా పోటీ చేసిన వైసీపీ విజయాన్ని అడ్డుకోలేరన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షులు జొన్నవాడ ఆలయ చైర్మన్ మావులూరు శ్రీనివాసులురెడ్డి, వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు నల్లపురెడ్డి రజిత్ కుమార్‌రెడ్డి, యువనేత దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, రాష్ట్ర పసుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్ యాదవ్, కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గుణపాటి సురేష్‌రెడ్డి, సీనియర్ నాయకులు గూడూరు ప్రభాకర్‌రెడ్డి, కైలాసం శ్రీనివాసులురెడ్డి, ఎంపీపీ శంకరయ్య, వైస్ ఎంపీపీ మమత తదితరులు పాల్గొన్నారు.

## నూతన రామాలయం నిర్మాణానికి సమావేశం



**రాపూరు, ఫిబ్రవరి25ప్రభాతవార్త** మండల కేంద్రమైన రాపూరులో శివాలయం వద్ద వున్న పాత రామాలయం స్థానంలో నూతన రామాలయం నిర్మాణానికి సంభందించి పలువురు గ్రామ పెద్దలు ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్నపలువురు పెద్దలు మాట్లాడుతూ గతంలో మందిరానికి సంబందించి 13 ఉభయాలు వుండేవని కాని గత కొన్నిసంవత్సరాలుగా ఆలయంలో ఉభయాలు జరగడం లేదని ముందుగా ఈ ఏడాది పాత పద్దతిలో ఉత్సవాలు, ఉభయాలు జరిగేలా చూడాలని కోరారు. అనంతరం గ్రామంలోని పెద్దలతో వచ్చే ఆదివారం నాడు మందిరంలో సమావేశంనిర్వహించి నూతన ఆలయనిర్మాణానికి సంబందించి వారి సలహాలు స్వీకరించడం, నూతన కమిటీ ఏర్పాటుకు సంబందించిన విషయాలను చర్చించడం జరుగుతుందని తెలిపారు. స్వామి వారి ఆలయఅర్చకులు కారంచేటి వెంకటేశ్వర రావు, కారంచేటి రామనాధేశ్వర శర్మ, ఆలయానికి చెందిన ఉభయదారులు దామిశెట్టి సురేష్, పార్లపల్లి రామ్మూరి, రాపూరు గోపిచంద్,ఏటూరు పుల్లారెడ్డి,మేంటా సుధాకర్,ఏటూరు మురళీ మోహన్ రెడ్డి, తాటి శ్రీనివాసులు,పిట్టబోయిన వెంకటసుబ్బయ్య,పిల్లకదుపు చంద్రశేఖర్,శివకుమార్,పాలవల్లి గోపిచంద్,బులగాకుల మునీంద్రా రెడ్డి,బండి వెంకట రెడ్డి, తదితరులున్నారు.

## సోమిరెడ్డికి టిక్కెట్టు ఇవ్వకపోవడం చాలా బాధాకరం



**ముత్తుకూరు, ఫిబ్రవరి25, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీని అంటిపెట్టుకుని సర్వేపల్లి నియోజకవర్గాన్ని దోచుకుంటున్న సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి టిడిపి అధిష్టానం సోమిరెడ్డికి సర్వేపల్లి నియోజకవర్గ టికెట్టు ఇవ్వకపోవం చాలా బాధగా ఉందని,ఈ మాట మనస్ఫూర్తిగా చెబుతున్నానని వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు.ఆదివారం మండలంలోని పంటపాలెం పంచాయతీలో అభివృద్ధి సంబంధించిన వైయస్సార్ హెల్త్ క్లినిక్,రైతుభరోసా కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమిరెడ్డి టికెట్టు కోసం నానా అగచాట్లు పడుతున్నాడని,నియోజకవర్గ ప్రజలు వద్దంటున్నా ఆ నియోజకవర్గాన్ని అంటిపెట్టుకుని ఉన్నాడన్నారు.ఈయనకు టికెట్టు ఇస్తే నాకు బాగుటుందని,ఇతను చేసిన అవినీతి గురించి ప్రజలకు చెప్పవచ్చునని,మిగిలిన వారు ఎవరైనా వస్తే వారి గురించి నేను ఏమి మాట్లాడాలన్నారు.టిడిపి అధిష్టానమే సర్వేనియోజకవర్గానికి సంబంధించి టికెట్టు కేటాయించడానికి నానాఅగచాట్లు పడుతున్నారన్నారు.సర్వేపల్లి నియోజకవర్గ ప్రజల అండందడలన్నీ నాపై ఉన్నాయని డెఫినెట్లీ గెలుస్తానని,మరళా ముఖ్యమంత్రిగా జగన్మోహన్‌రెడ్డి అవుతారని ఆయన అన్నారు.రాష్ట్రంలో ఇంత అభివృద్ధి జరిగిన సంఘటన ఏ రాష్ట్రంలో లేదన్నారు.జగన్మోహన్‌రెడ్డి ప్రజల సంక్షేమం కోసం పరితపిస్తున్నారన్నారు.టిడిపి నాయకులు ఎంత అవాక్కులు,చవాక్కులు మాట్లాడిన ప్రజలు వైసీపీకి బ్రహ్మరథం పడతామన్నారు.రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు సంక్షేమ పథకాలన్నీ సంపూర్ణంగా అందాయని,అభివృద్ధి పనులు పూర్తిచేసి ప్రారంభోత్సవాలు చేస్తున్నామన్నారు.అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలతో గ్రామ రూపురేఖలు మార్చిన ఘన చరిత్ర తమ ప్రభుత్వానిదేనన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా సచివాలయ వ్యవస్థను రూపొందించి వివిధ రకాల ప్రభుత్వ సేవలను ఇంటివద్దకే తీసుకుని వచ్చామన్నారు.రైతులకు కావాల్సిన అన్ని సదుపాయాలు సమకూరుస్తూ గ్రామంలో ఆర్‌బికెలు నిర్మించి రైతులకు కూడా ఒక కార్యాలయం ఉండేలా రైతుభరోసా కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.గ్రామాల్లో పలురకాల భూసమస్యలు పరిష్కరించి అర్హత కలిగిన వారికి ఆయా భూములపై సర్వహక్కులు కల్పించిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరి ఇంటింటి ఇంటిస్థలం,భూపట్టాలు అందించామని,ఇంకా మిగిలిన వారికి కూడా పట్టాలు అందించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారని చెప్పారు.గడపగడపకు కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించానని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.గత మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి నిర్వహించారని త్వరలోనే సరికొత్త మ్యానిఫెస్టోను రూపొందించిన ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తారని తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి సభకు అపూర్వ స్పందన వస్తుందన్నారు. స్థానిక వైసీపీ నాయకుడు మారు సుధాకర్‌రెడ్డి వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం వ్యవసాయ భవన నిర్మాణానికి నిధులు అందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మెట్టా విష్ణువర్ధన్‌రెడ్డి,స్థానిక సర్పంచ్ ఆలపాక సీనయ్య,మాజీ జడ్పీటీసీ నెల్లూరు శివప్రసాద్,మునుకూరు రవికుమార్‌రెడ్డి,ఈదురు రామ్మోహన్‌రెడ్డి,పల్లంరెడ్డి జనార్ధన్‌రెడ్డి,చెంగారెడ్డి,కాటంరెడ్డి వసంతకుమార్‌రెడ్డి,దిలీప్,ఎంపీపీ గండవనం సుగుణ,దువ్వూరివారిపాలెం సర్పంచ్ కృష్ణవేణి,ఎంపిటిసి సభ్యులు విజయకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు చెరువుకు సాగునీరు విడుదల చేయకపోతే ఆందోళనకు సిద్ధం



**చేజర్ల ఫిబ్రవరి 25 ప్రభాతవార్త** చేజర్ల మండలంలోని పాడేరు గ్రామ చెరువుకు అధికారులు సాగునీరు విడుదల చేయకపోతే మంగళవారం రైతులు బిజెపి నాయకులు సంయుక్తంగా కలిసి నాయకుల ఆధ్వర్యంలో ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆదివారం 24 ఎల్ కెనాల్‌ను బిజెపినాయకులు పరిశీలించి అనంతరం వారు మాట్లాడుతు పాడేరు గ్రామ చెరువుకు గొల్లపల్లి గ్రామ చెరువుకు అధికారులు వెంటనే సాగునీరు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఆ గ్రామంలో వరి పంట వేసుకున్న రైతులు సాగునీరు లేక పంట ఎండిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలియజేశారు. ఎన్ని సార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని తెలిపారు. అలాగే పొదలకూరు మండలానికి సాగునీరు విడుదల చేస్తున్నారు కాని చేజర్ల మండలంలో ఉన్న రైతులను అధికారులు ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని విమర్శించారు.ఈకార్యక్రమంలో బిజెపినాయకులు గుండాల విజయబాస్కర్‌రెడ్డి,బత్తల కృష్ణయ్య,కుంకు బాలయ్యానాయడు,వెంకరామానాయుడు, తదితర నాయకులు రైతులు పాల్గొన్నారు.

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త

## గాంధీ ఆశ్రమంలో సర్వమత ప్రార్ధనలు



**ఇందుకూరుపేట, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త** మండలంలోని పల్లిపాడు గాంధీ ఆశ్రమంలో కమిటీ సభ్యులు గంపల మంజుల, స్కూల్ విద్యార్థులు మహాత్మాగాంధీ విగ్రహానికి, పొనక కనకమ్మ విగ్రహాలకు ఖాదీ వస్త్రము, నూలమాల సమర్పించారు. అనంతరం కొత్తూరు హైస్కూల్ ఉపాధ్యాయులు పీవీ శేషయ్య స్కూల్ విద్యార్థులకు మహాత్మాగాంధీ యొక్క ఉన్నత ఆశయాల గురించి విద్యార్థులకు వివరించారు. అదే విధంగా విద్యార్థులందరూ ఆయనని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మూడోసారి సేవ చేయడానికి సిద్ధం : మంత్రి కాకాణి



**మనుబోలు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త** రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సిద్ధం ప్రచారం వెనుక పోరాటం కాదని మూడో సారి అవకాశం ఇస్తే సేవకు సిద్ధమని అర్ధమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్ మంత్రి వర్యులు డాక్టర్ కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన మనుబోలులో ఆదివారం సాయంత్రం వీరభద్ర దేవాలయం వద్ద వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తూర్పు వీధికి చెందిన 40చేనేత కుటుంబాలు టీడీపీ వీడి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. ఈసందర్భంగా కాకాణి గోవర్ధన్‌రెడ్డి చేనేత కార్మిక కుటుంబాలకు పేరుపేరున కండువాలు వేసి అక్కడ సభలో ప్రసంగించారు. ఎన్నికల సమయం వస్తుండటంతో పెద్దఎత్తున చేనేత కార్మికులు తమ పార్టీలో చేరడం పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం వచ్చి నాలుగు సంవత్సరాల 10 నెలలు పూర్తి చేసుకుందని, రాబోవు రెండు నెలలు తమకు చాలా కీలకమైన సమయం అని మంత్రి తెలిపారు. ప్రజలు ఏ ప్రభుత్వం మేలు చేసిందని ఆలోచించాలని, ఏ పార్టీ ఏమి ఇచ్చిందో గుర్తుచేసుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రతి నెల ఒకటో తేదీ ఉదయం 6గంటల కల్లా రూ.3వేలు పింఛన్ తలుపుతట్టి ఇస్తున్న ఏకైక ప్రభుత్వం వైకాపా అని అన్నారు. ఒకటో తేదీ కల్లా తలుపు తట్టి పింఛన్ ఇచ్చేటట్లు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందని కితాబునిచ్చారు. సంఘబంధం ఆసరా నాలుగు విడతలు ఇచ్చామని, అలాగే 45 సంవత్సరాలు నిండిన మహిళలకు చేయూత నాల్గో విడత ఈ నెలాఖరుకు విడుదల చేస్తామని చెప్పారు. రాష్ట్రంలో అమ్మఒడి, విద్యా దీవెన, వసతి దీవెన, రైతు భరోసా, కాపు నేస్తం, ఈబీసీ నేస్తం, చేనేత నేస్తం ఇచ్చిన ఘనత మన ప్రభుత్వానికి చెందిందని చెప్పారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరే చేనేత నేస్తానికి ఏడాదికి రూ.24వేలు ఇస్తున్నారని తెలిపారు. చేనేత కుటుంబాల గురించి చెప్పడమే తప్ప ఆదుకునే వాడు లేదని తెలిపారు. తమ ప్రభుత్వ హయాంలో తాను సర్వేపల్లి నియోజకవర్గం రూ.376 కోట్లు అభివృద్ధి పనులు చేసినట్లు చెప్పారు. అలాగే మనుబోలులో రూ.270 కోట్లతో సిమెంటు రోడ్లు సైడుకాలువలు వేసినట్లు తెలిపారు. రూ.5కోట్లతో సచివాయలం, రైతు భరోసా, వైఎస్సార్ హెల్త్ క్లీనిక్ నిర్మించామని తెలిపారు. రూ.4.18కోట్లతో ఇంటింటికి తాగునీరు ఇచ్చే పథకం పనులు జరుగుతున్నాయని తెలిపారు. సుళ్లూరుపేటలో రబీ సీజన్‌లో ఇప్పుడు కోతకు వచ్చిన ధాన్యం రూ.24వేలకు అమ్ముకుంటున్నారని, ఇంత రేట్లు ఎప్పుడైనా పెరిగాయా అని అడిగారు. సర్వేపల్లి నియోజకవర్గంలో తనపై గెలిచేందుకు చంద్రబాబునాయుడు సర్వేలు నిర్వహించాడని, తనపై గెలవడానికి ఎవరు దరిదాపుల నిలవరని, సోమిరెడ్డికి టికెట్ ఇస్తే ఓడిపోతామని సర్వే చేసింట్లు సభలో గుర్తు చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ గుండాల వజ్రమ్మ, మండల కన్వీనర్ బొమ్మిరెడ్డి హరిగోపాల్‌రెడ్డి, ఉప సర్పంచ్ కడివేటి చంద్రశేఖర్‌రెడ్డి, నెట్‌క్యాప్ డైరక్టర్ దాసరి భాస్కర్‌గౌడ్‌లు మాట్లాడారు. ఈ సభలో తెలుగుదేశం పార్టీ వీడి కన్నా వెంకటరమణయ్య, కన్నా సిద్దయ్య, కన్నా శ్రీనివాసులు, కే.వెంకటేశ్వర్లు, కన్నా ధర్మయ్య, బాల మహేష్, కే.కిరణ్, కటికాల శ్రీధర్, ఆర్.వెంకటేశ్వర్లు, కన్నా ప్రసాద్, కడవల ప్రసాద్, పులిబాబు, సత్య, బ్రహ్మలు, 40 కుటుంబాలకు మంత్రి కండువా వేసి పార్టీలోకి చేర్చుకున్నారు. అలాగే ఎస్సీ,ఎస్టీ కాలనీ నుండి పలువురు టీడీపీ వీడి వైకాపాలో చేరారు. ఈ కార్యక్రమంలో సొసైటీప్రెసిడెంట్ మారం రెడ్డి ప్రదీప్‌రెడ్డి, మన్నెమాల సుధీర్‌రెడ్డి, ముంగర రవీంద్రరెడ్డి, బొమ్మిరెడ్డి మధురెడ్డి, చల్లా నవకోటి, చల్లా రవీంద్ర, బొమ్మిరెడ్డి పార్థురెడ్డి పాల్గొన్నారు.

# వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ ప్రారంభించిన ఎంపీ ఆదాల



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త** భారత్ నిర్మాణ సేవా కేంద్రం(వైఎస్సార్ హెల్త్ క్లీనిక్)ను నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్‌ఛార్జీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి ప్రారంభించారు. కాకుపల్లి గ్రామంలో రూ.26లక్షల ఎంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులతో నిర్మించిన వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లీనిక్‌ను ఆదాల ప్రారంభించారు. తొలుత కాకుపల్లిలో వెలసియున్న శ్రీ దేశమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ కోసూరు సుభాషిని అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానికులను ఉద్దేశించి ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం రెండును సమాన ప్రాతిపదికన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు జగన్‌కి అండగా నిలవాలన్నారు. రాష్ట్రంలోనే నెల్లూరు నియోజకవర్గం నెంబర్ వన్ స్థానంలో ఉంచేందుకు వెయ్యి కోట్లు రూపాయల నిధులతో సమగ్ర ప్రణాళికతో ముందుకు పోతున్నామన్నారు. అభివృద్ధి పథంలో ఇలానే ముందుకు సాగాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఎంపీ ఆదాల ప్రభాకర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్ హెల్త్ విలేజ్ క్లినిక్‌ను ఏర్పాటు చేసిందన్నారు. అనంతరం కాకుపల్లిలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్, మాజీ డీసీసీబీ అధ్యక్షులు ఆనం విజయకుమార్‌రెడ్డి, నెల్లూరు విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, ఏఎంసీ చైర్మన్ పేర్నాటి కోటేశ్వరరెడ్డి, ఎంపీపీ బూడిద విజయకుమార్, జిల్లా వైసీపీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్‌రెడ్డి, జిల్లా వైఎస్సార్‌సీపీ నాయకులు కోసూరు కేశవులుగౌడ్, రైల్వే బోర్డు సభ్యులు స్వర్ణ వెంకయ్య, ఉప సర్పంచ్ వెంకటేశ్వరరెడ్డి, స్థానిక వైసీపీ సీనియర్ నాయకులు సిగిలి రమణారెడ్డి, కలిమిలి రమణయ్య, వేణు,భాస్కర్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, రాధాకృష్ణారెడ్డి, కలిమిలి రమణయ్య, వేణు భాస్కర్‌రెడ్డి, కిషోర్‌రెడ్డి, రాధాకృష్ణారెడ్డి,రాదయ్య, సిగిలిశ్రీనివాసులురెడ్డి, జిల్లా వైసీపీ యువ నాయకులు గుం టక వంశీ, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలో ప్రశాంతంగా గ్రూప్2 పరీక్షల నిర్వహణ

### -84.21శాతం హాజరు, గైర్హాజరైన 3775 అభ్యర్థులు
### -పరీక్షాకేంద్రాలను తనిఖీచేసిన ఇన్‌చార్జ్ కలెక్టర్



**నెల్లూరు, ఫిబ్రవరి25 ప్రభాతవార్త-విద్య** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్‌సర్వీస్ కమిషన్ (ఏపిపిఎస్సీ)ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన గ్రూప్2 పరీక్షలు ప్రశాతంగా జరిగాయి. ఈ పరీక్షల నిర్వహణకు జిల్లా వ్యాప్తంగా 80పరీక్షా కేంద్రాలను ఎంపిక చేయగా 23908మంది హాజరు కావాల్సి ఉంది. పరీక్షల్లో 84.21శాతంతో 20133మంది అభ్యర్ధులు హాజరు అయ్యారు.3775మంది అభ్యర్ధులు గైర్హాజరైయ్యారు. నగరంలోని పరీక్షాకేంద్రాలైన పప్పులవీది మున్సిపల్‌హైస్కూల్, ఆర్ఎస్ఆర్, ఆరుణాచలం వీధిలోని నారాయణ స్కూల్, నవాబుపేటలోని బివిఎస్ పాఠశాల, చిన్నబాలయ్య నగర్‌లోని మున్సిపల్ పాఠశాల ను జిల్లా ఇన్‌చార్జ్‌కలెక్టర్ వికాస్ మర్మత్ పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. విద్యార్థులను ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా అన్నీచర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. జిల్లాలో ప్రశాతం వాతావరణంలో పరీక్షలు జరుగు తున్నాయన్నారు. 30మంది అధికారులను రూట్ ఆఫీసర్లుగా నియమించామని, ప్రతి కేంద్రంలో సమ న్వయ అధికారులు ,చీఫ్ సూపరింటెండెంట్‌లు పర్య వేక్షణ ఉంటుందన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎటు వంటి అవాంచనీయ సంఘటనలు చోటుచేసుకోకుం డా పోలీసుశాఖ సమన్వయంతో గట్టి బందోబస్తు ఏ ర్పాటుచేయటం జరిగిందన్నారు. విద్యార్థులు వారి వారి సెల్‌ఫోన్లు, విలువలైన వస్తువులను భద్రపరు కునేందుకు సైతం ప్రత్యేక ఏర్పాటుచేశామన్నారు. అన్నీ శాఖల సమన్వయంలో పరీక్షలు ప్రశాతంగా జరిగాయని



# ఆర్యవైశ్యుల ఐక్యత వర్ధిలాలి



**పొదలకూరు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త** సమాజంలో ప్రతి ప్రాంతంలో వ్యాపారాలు చేసే విషయంలో ఆర్యవైశ్యులది సింహభాగం అని అందుకే అన్ని ప్రాంతాలలో ఆర్యవైశ్యుల ఐక్యత వర్ధిలాలని రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్న రామ సత్యనారాయణ పేర్కొన్నారు. పొదలకూరు పట్టణంలో రూరల్ ఆర్యవైశ్య సంఘంతోపాటు జిల్లా రూరల్ యువజన ఆర్యవైశ్య సంఘం జిల్లా మహిళా, పొదలకూరు మండల ఆర్యవైశ్య సంఘం,మండల యువజన ఆర్యవైశ్య సంఘం పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘలా కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆర్యవైశ్య రాష్ట్రనాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు చిన్న రామ సత్యనారాయణ మాట్లాడుతు ఆర్య వైశ్యులు కేవలం వ్యాపార రంగంలోనే కాకుండా అన్ని రంగాలలోను ఎదిగేందుకు తమకు తాము కృషి చేయాలని ఆర్యవైశ్యుల సంఘం ఐక్యత ఆవశ్యకత అవసరం ఎంతైనా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. స్థానిక బోగోలు కృష్ణారెడ్డి కళ్యాణ మండపంలో జిల్లా రూరల్ ఆర్యవైశ్య నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతు మహాత్మాగాంధీ పొట్టి శ్రీరాములు జీవిత విషయాలు అందరికి తెలిసినేయనని ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ఆర్యవైశ్య నాయకులు కుంజేటి రోశయ్య దగ్గర నుండి టి.జి వెంకటేష్ వరకు ప్రముఖ పాత్రలు పోషించి ఆర్యవైశ్యుల ఖ్యాతి నిలబెట్టారని ఈ విషయాన్ని మనం గుర్తురెగి పాటించాలని అన్నారు. సమాజంలో ఆర్యవైశ్యుల ఎంతో కీలకమని సంఘటితంతో ఉంటే వైశ్యుల ప్రాముఖ్యత అర్ధం అవుతుందని అన్నారు.ఆర్యవైశ్యులు ఏ ప్రాంతంలో ఏక్కడ ఉన్నా ఎటువంటి కష్టానికి,నష్టానికి గురైనా ఆర్యవైశ్యుల సంఘాలు ఆదుకు నేందుకు సిద్దంగా ఉన్నాయని స్థానిక కమీటిల నుండి మండల జిల్లా రాష్ట్ర స్థాయి కమీటిలకు సంఘాలకు సమాచారం ఇస్తే క్షణాలలో స్పందిస్తామని ఎక్కడ ఆర్యవైశ్యులు ఇబ్బంది పడకుండా కష్టనష్టాలు పడకుండా అందుకు సంబందించిన ప్రణాళికలు సిద్దం చేశామని ఐక్యతతో అడుగు ముందుకు వేయాలని వైశ్యుల ఆవశ్యకత ప్రభుత్వాలకు నాయకులు అర్ధం అవుతుందని మార్గదర్శులుగా పాటించాలని ఆయన సూచించారు. కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవానికి ముఖ్య అతిధు లుగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ మాజీ అధ్యక్షులు జయంత్ . వెంకటేశ్వర్లు, రూరల్ ఆర్యవైశ్య ప్రధాన కార్యదర్శి చందా వెంకటస్వామి, వర్కింగ్ సెక్రటరీ పొట్టి సుధాకర్,రూరల్ ఆర్యవైశ్య సంఘం కోశాధికారి ఆదినారాయణ, రూరల్ ఆర్యవైశ్య యువజన విభాగపు అధ్యక్షులు రాజా సురేంద్ర,జిల్లా రూరల్ యువజన ఆర్యవైశ్య సంఘం ,జిల్లా మహిళా,పొదలకూరు మండల ఆర్యవైశ్య సంఘం ,మండల యువజన ఆర్యవైశ్య సంఘం,పట్టణ ఆర్యవైశ్య యువజన సంఘం కార్యవర్గ ప్రమాణస్వీకారం అంగరంగ వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యాక్షులు మెంటా వీర బ్రహ్మం గుప్తా,రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ తిరివీధి ప్రకాష్‌రావు, ప్రధాన కార్యదర్శి షణ్ముఖరావు, మహాసభ కోశాధికారి శ్రీనివాసులు,మహాసభ చీఫ్ ఆర్గనైజర్ కోటా గురుబ్రహ్మం,తిరివీధి రాదాకృష్ణయ్య,మహాసభ కార్యవర్గ సభ్యులు వేణుగోపాల్ రావు,ఉపాధ్యాక్షులు బొంతల వెంకటేశ్వర్లు,జిల్లా అర్బన్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొండా ప్రవీణ్‌శంకర్,యువజన సంఘం అధ్యక్షులు దూప గుంట శబరి వరప్రసాద్,మహిళా అధ్యక్షురాలు కొప్పారావుఉరి ,రజని , రూరల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వర్కింగ్ సెక్రటరీ పొట్టి సుధాకర్,జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యాక్షులు రాచాపూటి ధనుంజయరావు,జొన్నలగడ్డ బ్రహ్మయ్య,పొదల కూరు మండల ఆర్యవైశ్య సంఘం గౌరవాధ్యక్షులు చిట్టూరు వెంకట సుబ్రమణ్యం, జిల్లా మహిళా ఆర్య వైశ్య సంఘం సెక్రటరీ విజయలక్ష్మీ ట్రెజరర్ అమరా సుప్రజా,రూరల్ యువజన ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రాజా సురేంద్రబాబు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తన్నీరు సురేష్‌బాబు,పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గుర్రం మేరా మధు, మండల ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు పైడా కామేశ్వరరావు,నారాయణ అలియాస్ చిన్నా తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ, జనసేన కూటమితో మరింత బలం పెరిగింది



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ, జనసేన పొత్తుతో నియోజకవర్గంలో మరింత బలం పెరిగిందని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి అన్నారు. రూరల్ పార్టీ కార్యాలయంలో ఆమంచర్ల, గోటువారి కండ్రిగ గ్రామాలకు చెందిన పలువురు శ్రీధర్‌రెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి గిరిధర్‌రెడ్డి టీడీపీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కీలక నేతలు టీడీపీలోకి రావడం సంతోషకరమని శ్రీధర్‌రెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి ప్రాధాన్యత ఉంటుందని, రాష్ట్ర భవిష్యత్తు భాగుపడాలంటే చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని, ఆ క్రమంలోనే పెద్దఎత్తున వివిధ పార్టీల నుంచి పలువురు టీడీపీలో చేరుతున్నారని శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి జలదంకి సుధాకర్, టీడీపీ నాయకులు మలినేని వేణు నాయుడు, వాకా వెంకటేశ్వర్లు, జడ్పీ కోఆప్షన్ మెంబరు షేక్ అల్లాబక్షు, సాదినేని వెంకటేశ్వర్లు నాయుడు, డి.అశోక్, వేమినేని మురళి, నెల్లూరు అశోక్, గూటూరు భాస్కర్ నాయుడు, గూటూరు వెంకటేశ్వర్లు, వల్లెపి వెంకటేశ్వర్లు, అజీజ్, కూకటి పుట్టయ్య, కూకటి మోహన్, కూకటి వెంకటేష్, మన్నవరం సురేష్, సేవజ్యోతి కాలనీ(బిషప్ కాలనీ)ఎల్.ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 పరీక్షలు ప్రశాంతం



**కోవూరు,ఫిబ్రవరి25 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాల, కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, టీఎన్‌సీ కళాశాలలో ఆదివారం నిర్వహించిన ఏపీపీఎస్‌సీ గ్రూప్-2 పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం ఈ మూడు కేంద్రాల పరిధిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడమే కాకుండా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలయ్యేలా పోలీసులు చర్యలు తీసుకున్నారు. ట్రైనీ డీఎస్పీ హేమలత, కోవూరు సీఐ టీవీ శ్రీనివాసరావు, ఎస్సై రంగనాథ్ గౌడ్, పోలీసులు ఈ మూడు కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్షా హాల్‌లోకి కేవలం హాల్ టికెట్ తప్ప వేరే ఏ వస్తువులను తీసుకెళ్లనీయకుండా పటిష్ట చర్యలు చేపట్టారు. గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన గ్రూప్-2 పరీక్షకు 1000 మంది హాజరు కావాల్సి ఉండగా 870 మంది హాజరయ్యారు. అదేవిధంగా కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలపరీక్షా కేంద్రంలో 220 మంది హాజరు కావాల్సి ఉండగా.. 192 మంది హాజరయ్యారు. అదేవిధంగా టీఎన్‌సీ కళాశాలలో 217 మందికి గానూ 189 మంది మాత్రమే హాజరయ్యారు. మొత్తం ఈ పరీక్షలకు 186 మంది గైర్హాజరు కావడం గమనార్హం.

## లారీ ట్రక్ అసోసియేషన్ అభివృద్ధికి కృషిచేస్తాం



**ముత్తుకూరు,ఫిబ్రవరి25,ప్రభాతవార్త :** నూతనంగా ఏర్పడిన హెచ్‌ఎమ్‌సి మినీ ట్రక్ ఓనర్స్ అండ్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు షఫీఉల్లా అన్నారు. ఆదివారం అసోసియేషన్ సభ్యుల గురించి ఆయన మాట్లాడుతూ, అసోసియేషన్ సభ్యులకు ఏ కష్టం వచ్చినా టిడిపి ముందుంటుందని,మీ అసోసియేషన్ అభివృద్ధి కోసం పార్టీ ఎల్లవేళలా కృషి చేస్తుందన్నారు.స్టేట్ ప్రసిడెంట్ ఆసీఫ్‌పాషా,స్టేట్ వైస్‌ప్రెసిడెంట్ గోపాల్‌రాజు,ఎమ్‌డి షహీద్,ఎస్‌డి కరిముల్లా,ఎమ్.భాస్కర్,స్టేట్ సెక్రటరీ పి.మదన్ మోహన్,జాయింట్ సెక్రటరీ పి.బాలకృష్ణ,స్టేట్ ట్రెస్యూరర్ ఎస్‌కె మౌలాలి,జాయింట్ ట్రెజరర్ గున్నేశ్వరరావు,రెస్క్యూ హెడ్ ఎస్‌కె షబ్బీర్,రికవరీ టీమ్ హెడ్ పి.వెంకటసుబ్బారెడ్డి,మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## కావ్యను కలిసిన గునుపాటి రమేష్‌రెడ్డి



**కావలి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** డిసిసి మాజీ జనరల్ కార్యదర్శి గునుపాటి రమే ష్‌రె డ్డి ఆదివారం కావలి ముసునూరులోని టిడిపి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి నివాసానికి వెళ్లారు. కావ్య దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. టిడిపి అసెంబ్లీ అభ్యర్థిగా ఎంపిక పట్ల ఆయనకు అభినందనలు తెలిపారు. ఆయన వెంట 23వ వార్డు నాయకులు పాల్గొన్నారు.

## మంత్రికి ఘనస్వాగతం



**ముత్తుకూరు,ఫిబ్రవరి25,ప్రభాతవార్త :** మండలంలోని పంటపాలెం పంచాయతీలో జరిగిన అభివృద్ధి ప్రారంభోత్సవాలకు విచ్చేసిన రాష్ట్రవ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డికి స్థానిక సర్పంచ్ ఆలపాక సీనయ్య,మాదినేని ప్రభాకర్‌నాయుడు,ఎంపిటిసి సభ్యులు విజయకుమార్‌రెడ్డి,ఉపసర్పంచ్ తిన్నెలపూడి బ్రహ్మానందం,లెనిన్‌తో కలిసి సర్పంచ్ మంత్రికి శాలువాకప్పి ఘనంగా ఆహ్వానించారు.పంచాయతీలో 20.80లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన వైయస్సార్ హెల్త్ క్లీనిక్‌ను,23.94 లక్షల వ్యయంతో నిర్మించి రైతుభరోసా కేంద్రాన్ని ప్రారంభించడానికి వచ్చిన రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతించారు.ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సొంతూరి మంచికోసం..రాజకీయాల్లోకి



**నెల్లూరు ఫిబ్రవరి 25, ప్రభాతవార్త-వైద్యం :** నేను శ్రమను నమ్ముకుని ఎదిగానని, డబ్బు సంపాదన కోసం రాజకీయాల్లోకి రాలేదని, నా సొంత ఊరుకి మంచి చెయ్యాలనే ఆలోచనతో రాజకీయాల్లోకి వచ్చానని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొం గూరు నారాయణ అన్నాడు. ఆదివారం నగరంలోని 3, 4, 5వ డివిజన్లలో బాబుష్యూరిటీ- భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో నారాయణ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆయనకి ఆయా డివిజన్ల నాయకులు క్రేన్‌లతో గజమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. ఆయా డివిజన్లలో వైసీపీ నేతలు ఆపార్టీని వీడి నారాయణ సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరాన్ని అభివృద్ధి చేయాలనే తపనతో ఎంతో అభివృద్ధి చేశానన్నాడు. ఈ దఫా ప్రత్యక్ష రాజకీయాల్లోకి నేను పోటీ చేస్తున్నానని గతంలో నేను చేసిన అభివృద్ధిని చూసి ప్రజలు రానున్న ఎన్నికల్లో గెలిపిస్తే రాష్ట్రంలోనే నగరాన్ని అగ్రగామిగా నిలిచేలా తీర్చిదిద్దుతానని నారాయణ తెలిపాడు. నేను పుట్టిపెరిగిన ఊరిని డెవలప్ చేయడమే నా ధ్యేయమని ఆయన వివరించాడు. తాను మంత్రిగా ఉన్న సమయంలో ఎండ్ టు ఎండ్ రోడ్లు వేయించామని అన్నాడు. దోమలు లేని నగరంగా తీర్చిదిద్దేందుకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ తీసుకొచ్చి దాదాపు 90శాతం పనులను పూర్తిచేశామని చెప్పాడు. మిగిలిన కొద్ది పాటి పనులు కూడా చేయలేక అవగాహనలేని వైసీపీ ఆ పథకాన్ని గాలికివదిలేసిందని విమర్శించాడు. టిడ్కో ఇళ్ళను అధికారంలోకి రాగానే వెంటనే పేదలకు అందిస్తానని ఆయన హామీఇచ్చాడు. నిరుపేదల జీవనోపాధులను మెరుగుపరచేలా కుటీర పరిశ్రమలను ఏర్పాటుచేసి వారికి ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందిస్తానన్నాడు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన వైసీపీని రానున్న ఎన్నికల్లో ఇంటికి సాగనంపేలా ఓటును టీడీపీకి వెయ్యాలన్నాడు. ఈ కార్యక్రమంలో తాళ్ళపాక అనూరాధ, మామిడాల మధు, నాయకులు, కార్యకర్తలు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

## 23వ వార్డు వైసిపి నాయకలు టిడిపిలో చేరిక



**కావలి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** కావలి పట్టణ 23వ వార్డుకు చెందిన పలువురు వైసిపి నాయకులు టిడిపి పార్టీలో చేరారు. భారీ బైక్ ర్యాలీతో ఆదివారం టిడిపి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి నివాసానికి చేరుకున్నారు. బాణాసంచా పేల్చి సంబరాలు చేశారు. వార్డు ఇన్‌చార్జ్ వర్ధినేని వెంకటేశ్వర్లనాయుడు, అంబటి కిషోర్, గోసు రవి, షేక్ రమీజ్‌ల ఆధ్వర్యంలో కొతగా ఓటు వచ్చిన, వైసిపి పార్టీని వీడిన వంద మంది టిడిపిలో చేరారు. వారందరికి కావ్య కృష్ణారెడ్డి కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టిడిపి అభ్యర్థి కావ్య మాట్లాడారు. కావలి నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల నుండి యువత తరలివచ్చి తనకు మద్దతు ఇవ్వడం ఎంతో ఆనందంగా వుందన్నారు. యువత అభ్యున్నతికి పాటుపడతానన్నారు. ప్రశాంత వాతావరణంలో కావలి పయనించేలా చేస్తానన్నారు. వైసిపి మీద వ్యతిరేకతతో, ప్రభుత్వ మార్పు కోసం, ఉద్యోగాల కోసం యువత తనకు మద్దతు ఇస్తుందన్నారు. అభివృద్ధే చేసే సత్తా కలిగిన చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిగా గద్దెనెక్కించాలన్నారు. కావలి టిడిపి అభ్యర్థిగా తనను మంచి మెజార్టీతో గెలిపించాలని కావ్య కృష్ణారెడ్డి కోరారు. 27వ వార్డు వైసిపి ముఖ్య నేతలు టిడిపిలో చేరిక... కావలి పట్టణం 27వ వార్డులోని వైసిపి ముఖ్యనేతలు, మత్స్యకారులు 27వ వార్డు ఇన్‌చార్జ్ హరికృష్ణ ఆధ్వర్యంలో ఆదివారం టిడిపి పార్టీలో చేరారు. వైసిపికి చెందిన వాయిల చంద్రహాస్, తానంగారి బాబు, ఆవుల బాలరాజు, ఆవుల గోవిందు, కాటంగారి ఇజ్రాయిల్ తదితరులు టిడిపి పార్టీలో చేరారు. వీరికి టిడిపి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి పార్టీ కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. టిడిపి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబు రావు, రాష్ట్ర కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి లీగల్ సెల్ కావలి నియోజకవర్గ అధ్యక్షులు గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, తదితరులు పాల్గొన్నారు. కావ్య కృష్ణారెడ్డికి మద్దతు ఇచ్చిన విశ్వబ్రాహ్మణ సంఘం. టిడిపి కావలి నియోజకవర్గ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డిని విశ్వబ్రాహ్మణ సంఘంనేతలు ఆయనను ఘనంగా సత్కరించి అభినందించారు. ఆదివారం కావ్య నివాసానికి వెళ్లారు. ఈ సందర్భంగా విశ్వబ్రాహ్మణ సంఘం కావలి పట్టణ కమిటీ అధ్యక్షులు గువ్వాడి ఓంకారాచారి మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలోని విశ్వబ్రాహ్మణుల మనసు నిండా టిడిపి వుందన్నారు. హృదయం నిండా కావ్య కృష్ణారెడ్డి వున్నారన్నారు. కావ్యను గెలిపించుకునే బాధ్యత విశ్వబ్రాహ్మణ సంఘం తీసుకుంటుందన్నారు. ఈ సంఘం ప్రధాన కార్యదర్శి ఎ.నంసింహారావు, ట్రెజరర్ బి.శివాచారి, సాధికారిక సమితి కావలి నియోజకవర్గ కన్వీనర్ ఎన్.శాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిరిపురం వైసిపి నుండి టిడిపిలోకి భారీ చేరికలు



కావలి రూరల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త కావలి రూరల్ మండలం సిరిపురం గ్రామం నుండి వైసిపి నుండి టిడిపి పార్టీలోకి భారీ చేరికలు జరిగాయి. ఆదివారం కావలి నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సిరిపురంకు చెందిన షేక్ సుల్తాన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు వైసిపిని వీడి భారీగా తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికి తెలుగుదేశం పార్టీ కావలి నియోజకవర్గ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి టిడిపి కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మీ అందరికి అండగా వుంటానని కావ్య వారికి భరోసా కల్పించారు. పెద్దఎత్తున ముస్లిం సోదరులు మద్దతు తెలపడం పట్ల కావ్య కృష్ణారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. షేక్ చాంద్‌బాషా, మౌలాలి, నబీబాషా, కరీంబాషా, రఫి, షాకీర్ ఆలి, పెద్దమౌలాలి, షాకీర్ బాషా, హజరత్, నజీర్, కాలేషా, ఖాదర్‌బాషా, బాజీ, బాషా, రఫి, తదితరులు టిడిపిలో చేరారు.

## క్రీడాఅభివృద్ధికి కృషిచేస్తాం




**ముత్తుకూరు,ఫిబ్రవరి25,ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లో క్రీడాఅభివృద్ధికి కృషి చేస్తామని సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు.ఆదివారం ముత్తుకూరులో నిర్వహించిన రాష్ట్రస్థాయి సెపక్‌తక్రా విజేతలకు బహుమతులు అందజేశారు.క్రీడలు మానసిక ఉల్లసానికి ఎంతగానో దోహదపడతాయన్నారు.ఈ ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన దాఖలు లేవన్నారు.ముత్తుకూరులో మినీ స్టేడియం నిర్మాణానిరి స్థలం ఏర్పాటు చేయడంతోపాటు నిధులు మంజూరు చేశామన్నారు.వైసీపీ ప్రభుత్వంలో అరాచకాలు ఎక్కువైయ్యాయని,ప్రజలు వైసీపీకి చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు.ఇంతమంది పిల్లలు వచ్చి ఈ పోటీల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు బొమ్మి సురేంద్ర,మండల పార్టీ అధ్యక్షుడు పల్లంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి నీలం మల్లికార్జునయాదవ్,తెలుగు యువత అధ్యక్షులు ఈపూరు మునిరెడ్డి,మైనార్టీ నాయకులు షఫీఉల్లా,జనసేన నాయకులు బొబ్బేపల్లి సురేష్‌నాయుడు,నాయకులు వై.కోదండరామయ్య,అక్కయ్యగారి ఏడుకొండలు,ఎల్లయ్య.బి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల బకాయిలను వెంటనే చెల్లించాలి




బిట్రగుంట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త ప్రభుత్వ ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు రావాల్సిన పిఎఫ్ బకాయిలు, డిఎ బకాయిలు వెంటనే విడుదల చేసి చెల్లించాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మయ్య డిమాండ్ చేశారు. బోగోలు మండలం కోవూరుపల్లి గిరిజన కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఆదివారం బహుజన టీచర్స్ అసోసియేషన్ మండల సర్వసభ్య సమావేశం బిటిఎ నేత చెముడుగుంట కృష్ణ ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మయ్య మాట్లాడుతూ 12 పిఆర్సీని ప్రకటించాలని, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు మనిసుబ్బు మాట్లాడుతూ తమ డిమాండ్లను ప్రభుత్వ పరిష్కరించకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఉపాధ్యాయుల అప్రంటీస్ విధానాన్ని రద్దు చేయాలని కోరారు.మహాత్మా జ్యోతిరావుఫూల్, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ల ఆశయ సాధనలో సమసమాజం కోసం, కులరహిత సమాజం కోసం ప్రతి ఒక్క బిటిఏ సభ్యుడు పాటుపడాలని కోరారు.ఈ సమావేశంలో బిటిఏ మండల అధ్యక్షులు ఆవుల కిషోర్, గౌరవాధ్యక్షుడు గంగాధర్, జిల్లా కార్యదర్శులు టి.రవి, సి.హెచ్.సుదర్శన్, సత్యం, కె.కృష్ణప్రసాద్, మండల కోశాధికారులు సురేష్‌బాబు, కె.మస్తాన్, కార్యవర్గ సభ్యులు నిత్యపూజయ్య, మహేష్, రాజమౌళి, హరికృష్ణ, కిషోర్, చిట్టేటి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## కావలిలో రౌడీయిజాన్ని సహించను...ఆర్యవైశ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటా !



**కావలి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త** కావలిలో రౌడీయిజాన్ని సహించేది లేదని, ఆర్యవైశ్యులకు, వ్యాపారవర్గాలకు అండగా వుంటూ కావలిని ప్రశాంత వాతావరణంగా వుండేలా చర్యలు చేపడతానని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. కావలి ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం రాత్రి ఆర్యవైశ్యులతో ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మెల్యే తనదైన శైలిలో మాట్లాడారు. కావలి పట్టణ ఆర్యవైశ్యులతో, వ్యాపారస్తులతో వున్న అనుబంధాన్ని నెమరువేసుకున్నారు. తాను కష్టపడి పైకి వచ్చానన్నారు. వ్యాపారస్తుల మనోగతం తనకు తెలుసునన్నారు. కావలి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథం వైపు పయనింపజేస్తానన్నారు. 2500 కోట్ల రూపాయల నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశామన్నారు. తనను రెండు సార్లు గెలిపించినందుకు కావలి రుణం తీర్చుకుంటానన్నారు. వ్యాపారవర్గాలకు స్వేచ్ఛ వుంటుందన్నారు.ఎల్లవేళలా అందుబాటులో వుంటానన్నారు. జగనన్న పాలనలో కావలి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని తెలియజేశారు. ఆర్యవైశ్యులంటే తనకు ఎనలేని ప్రేమ అన్నారు. వారిని కాపాడతానన్నారు. వైశ్యులకు ఎన్నో పదవులు ఇచ్చామన్నారు. బృందావనం హౌసింగ్ కాలనీ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీరాంమాల్యాద్రికి రెండు సార్లు కొండబిట్రగుంట పాలకమండలి చైర్మన్‌గా చేశానన్నారు. రానున్న ఎన్నికలలో జగనన్నను, తనను అత్యధిక మెజార్టీతో



గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మనోహర్‌బాబు, డాక్టర్ మంచికంటి రామస్వామి, వైసిపి నేతలు కనమర్లపూడి వెంకట నారాయణ,అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, తిరివీధి ప్రసాద్,పలువురు వస్త్ర వ్యాపారస్తులు పాల్గొని మాట్లాడారు.

## కమ్యునిటీ హాలు కట్ట కూడదంటు ప్రజల నిరసన



**బుచ్చి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని హరివిల్లు లేఔట్‌లో పబ్లిక్ అవసరాలకు వదిలిన స్థలంలో ఒక సామాజిక వర్గానికి సంబందించిన వారి కోసం కమ్యునీటి హాల్ నిర్మాణం చేయడం సరికాదని ఆప్రాంత వాసులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు విలేఖర్లతో మాట్లాడుతు హరివిల్లు లేవుట్ ఏర్పాటు చేసినప్పుడు ఆ లేఔట్‌లో స్థలాలు కొన్నవారి కోసం యాజమాన్యం 75 సెంట్లు పబ్లిక్ స్థలం కేటాయించడం జరిగిందని వారు తెలిపారు. అందులో పాఠశాల లేదా, పార్కు, లేదా ఏదైనా దేవాలయం కట్టాలిగాని ఒక సామాజిక వర్గానికి చెందిన వారి కోసం కమ్యునీటి హాల్ కేటాయించడం ఎంతవరకు సమంజిసమని వారు ప్రశ్నించారు. అక్కడ కమ్యునీటి హాల్ కడితే అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ విషయం జిల్లా కలెక్టర్ ,ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్తామని తెలిపారు. ఈ లేవుట్‌లో అన్ని సామాజిక వర్గాల వారు ఉన్నారని వారు చెప్పారు.

## జనసేన పార్టీకి ఎక్కువ ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలి !




**కావలి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** జనసేన పార్టీకి ఎక్కువ ఎమ్మెల్యే సీట్లు పెంచాలని కావలి జనసేన పార్టీ నేతలు డిమాండ్ చేశారు. తమ పార్టీకి 24 సీట్లే కేటాయించడం తగదన్నారు. కావలి రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి సమ్మను వెంకట సుబ్బయ్య, గౌరవాధ్యక్షులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, నియోజకవర్గ అధ్యక్షులు తోకల చంటిలు మాట్లాడారు. జనసేన, టిడిపి కూటమిలో భాగంగా శనివారం టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు విడుదల చేసిన ఉమ్మడి అభ్యర్థుల మొదటి జాబితాలో జనసేన పార్టీకి 24 సీట్లు కేటాయించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాపు సామాజిక వర్గం ఎక్కువ వుందన్నారు. అందువల్ల ఇంకా సీట్ల శాతాన్ని పెంచాలని డిమాండ్ చేశారు. కావలి జనసేన, టిడిపి ఉమ్మడి అభ్యర్థుల జాబితాలో కావలి నియోజకవర్గం టిడిపి అభ్యర్థిగా కావ్య కృష్ణారెడ్డి పేరు ప్రకటించడం జరిగిందన్నారు. ఆయనకు జనసేన శుభాకాంక్షలు తెలుపుతుందన్నారు. అయితే కావ్య కృష్ణారెడ్డి జనసేన పార్టీ నాయకులను ఇప్పటి వరకు సంప్రదించకపోవడం బాధాకరమన్నారు. జనసేన, టిడిపి పొత్తు మరిచిపోయారా అని వారు ప్రశ్నించారు. కావ్య గెలుపు కోసం పాటుపడతామన్నారు. ఇటీవల అనంతపురం రాప్తాడులో జగన్ బహిరంగ సభలో విలేకర్లపై దాడి, కర్నూలు జిల్లాలో పత్రికా కార్యాలయంపై దాడులు జరగడం ప్రజాస్వామ్యంలో మంచిపద్ధతి కాదని హెచ్చరికలు చేశారు. ఈ దాడులు తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గెలుపోటములు శాసించే సత్తా కాపులకే వుందన్నారు. అందుచేత కాపులకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ప్రజారాజ్యం పార్టీ తరపున చిరంజీవి పోటీ చేశారన్నారు. 2019లో జనసేన పార్టీ తరపున పవన్‌కళ్యాణ్ ఒంటరిగా పోటీ చేయడం వల్లే టిడిపి ఓటమి చెందిందన్నారు. 2019లో జనసేన పార్టీకి 6 శాతం ఓటింగ్ వుందని, ఇప్పుడు 25 శాతం దాకా పెరిగిందన్నారు. దానికి తగ్గట్టుగా విడుదల చేయాల్సిన ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాలో సీట్లు ఎక్కువ జనసేన పార్టీకి కేటాయించాలని డిమాండ్ చేశారు. వైసిపి నేతలు విమర్శిస్తూ జనసేన పార్టీకి సీట్లు ఇంతేనా అని హేళనగా మాట్లాడుతూ రెచ్చగొడుతున్నారని మా బలం ఏమిటో మాకు తెలుసునని నీతులు చెప్పవద్దని హెచ్చరికలు చేశారు. రేపు జరిగే ఎన్నికలలో మీ పరిస్థితి ఏమిటో తెలుసుకోవాలని వారు వైసిపి నేతలకు హెచ్చరికలు చేశారు. ఈ సమావేశంలో జనసైనికులు బచ్చు ప్రసాదరావు, అమిరిశెట్టి శ్రీహరి, లక్ష్మణ్, రామకృష్ణ ఆనాల బ్రహ్మయ్య, ఉప్పాల పోల్యయ్య తదితరులు పాల్గొన్నారు.

## దోమల దెబ్బకు అల్లాడిపోతున్న ప్రజలు



**కోవూరు, ఫిబ్రవరి25 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో దోమల దెబ్బకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం మాత్రం చోద్యం చూస్తుందని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. కోవూరులోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పాలనలో ప్రభుత్వం దోమలపై దండయాత్ర చేస్తే ఈ వైసీపీ ప్రభుత్వంలో దోమలు ప్రజలపై దండయాత్ర చేస్తున్నాయన్నారు. గ్రామ పంచాయతీకి వచ్చిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఊడ్చేయడం వలన కనీసం పంచాయతీల్లో దోమల నివారణ కూడా చర్యలు చేపట్టలేని పరిస్థితిలో ఉందన్నారు. హత్యలు, దాడులు, ప్రమాదాల వలన చనిపోతున్న వారి కంటే దోమల వలన వచ్చే వ్యాధులతో చనిపోయే వారు ఎక్కువగా ఉన్నాయన్నారు. గత తెలుగుదేశం పాలనలో దోమల నివారణకు దోమలపై దండయాత్ర కార్యక్రమాన్ని చేపడితే వైసీపీ వారు హేళన చేశారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు దాటినా ఇంతవరకు గ్రామ పంచాయతీల్లో దోమల నివారణకు ఎటువంటి చర్యలు చేపట్టిన దాఖలాలు లేవన్నారు. ఫాగింగ్ యంత్రాలు మరమ్మతులకు గురైనా వాటిని పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. దోమ కాటువలన డెంగ్యూ జ్వరాలతో పాటు అనేక రకాల వ్యాధులు విజృంభిస్తున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు సత్యనారాయణరెడ్డి, రవికుమార్, విజయ్, గోపాల్, రంగారెడ్డి, శ్రీహరి, మహ్మద్, నాసిర్, నజీర్, యశ్వంత్, తదితరులు ఉన్నారు.

## మా బావమరిది టిడిపిలో చేరలేదు

**కావలి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** మాబావమరిది తెలుగుదేశం పార్టీలో చేరడం జరగలేదని 25వ వార్డు వైసిపి ఇన్‌చార్జ్ నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. తన బావ మరిది వింతా వెంకటేశ్వరరెడ్డి టిడిపిలో చేరినట్లు వార్తలు వెలువడ్డాయన్నారు. 25వ వార్డు మాజీ కౌన్సిలర్ నెల్లూరు సీతారావమ్మ తమ్ముడు తన బావమరిది వాసిపల్లి రవీంద్రారెడ్డి అని, ఆయన కళాశాల అధ్యా పకుడని వైసిపి అభిమాని అని తెలిపారు. దారినపోయే దానయ్యలను నా బావమరిదిగా చిత్రీకరిస్తూ రాయ డం మంచిది కాదని ఆయన తెలిపారు. పచ్చకండువాలు కప్పి బంధుత్వాలు అంటగట్టడం ఏమిటని ఆయన ప్రశ్నించారు.

## వైసీపీని గద్దెదించడమే లక్ష్యం

**నెల్లూరు ఫిబ్రవరి 25, ప్రభాతవార్త-వైద్యం :** ప్రజా వ్యతిరేక విధానాలను చేపడుతున్న వైసీపీ పార్టీని గద్దె దించడమే బీజేపీ లక్ష్యమని భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షుడు శీపారెడ్డి వంశీధర్‌రెడ్డి వక్కాణించాడు. ఆదివారం నగరంలోని రూరల్ నియోజకవర్గ పరిధిలోని నారాయణరెడ్డి పేట, కొత్తకాలువసెంటర్‌లలో బీజేపీ ప్రజాపోరు యాత్రని నిర్వహించారు. ఈ సందర్భంగా శీపారెడ్డి మాట్లాడుతూ కేంద్రం



ప్రజలకు అందచేస్తున్న సంక్షేమ పథకాలకు, రాష్ట్ర ప్రభుత్వం జగన్ ఫోటోలను వేసుకుని తాను ఇస్తున్నట్లు ప్రచారం చేసుకుంటూ పబ్బం గడుపుకోవడం సిగ్గుచేటని మండిపడ్డాడు. రాష్ట్రంలో చరిత్రలో లేనివిధంగా ఇసుక, గ్రావెల్, మైనింగ్ మాఫియాని జగన్ పెంచిపోషిస్తున్నాడని విమర్శించాడు. వైసీపీ ప్రభుత్వంలో ప్రజల ప్రాణ, మహిళల మానాలకే కాకుండా, వారి ఆస్తులకు సైతం రక్షణ లేకుండా పోయిందని ధ్వజమెత్తాడు. రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వం అధికారంలో ఉంటే రాష్ట్ర మరో బీహార్ అయిపోతుందని ఆయన అన్నాడు. ఈ కార్యక్రమంలో ఈశ్వరయ్య, రాష్ట్ర కార్యవర్గసభ్యుడు రఘునాథ్‌రాజు, పెంచలయ్య, పంది మస్తానయ్య, పల్నాటి సూరి, కే వెంకటేశ్వర్లు, యాకసిరి ఫణిరాజు, జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్‌కుమార్, మల్లిఖార్జున, చిలకపాటి శ్రీనివాసులు, సత్యనారాయణ, మదన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజును చేసేందుకే ఎఫ్.పి.ఓల ఏర్పాటు



**బుచ్చి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలోని వవ్వేరు కో ఆపరేటివ్ బ్యాంకు సమావేశ మందిరంలో బుచ్చిరెడ్డిపాళెం మండలం పార్మర్ ప్రోడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఇనమడుగు వెంకటరమణారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా ఆర్.ఎస్.ఎస్ జిల్లా సంఘ్‌చాలక్ బాలు సుబ్బారావు, కిసాన్ సంఘనాయకులు కాటూరు హరికిషోర్‌రెడ్డి, నాబార్డు నెల్లూరు జిల్లా డి.డి.ఎం.ఎం రవిసింగ్, జిల్లా వ్యవసాయాధికారి ముత్యాల శేషగిరి, కెనరా బ్యాంకు రీజనల్ మేనేజర్ రవిశంకర్, ఫుడ్ ప్రోసెసింగ్ అధికారి ఆర్.భాను చంద్ర, ఎఫ్.పి.ఒ ఫెడరేషన్ జోనల్ మేనేజర్ ఎస్.హర్షవర్ధన్‌రెడ్డి మరియు డైరక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎఫ్.పి.ఓ చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతు రైతులు ఉత్పత్తుల సంస్థ అంటే రైతులే స్వయంగా నిర్మాణం చేసుకొని నిర్వహణ చేసుకొని సంస్థయని ,రైతలే స్వయంగా ప్రమోటర్లుగా ,డైరక్టర్లుగా షేర్ హోల్డర్స్‌గా ఉంటారని తెలిపారు. ఈ రైతులు ఉత్పత్తిదారుల సంస్థలో కనీసం 750 మంది సభ్యులు చేరాలని రోజువారి నిర్వహణ కోసం మేనేజర్ లేదా సిఒఓని నియమించుకొని బోర్డులో తీసుకున్న నిర్ణయాలు అమలు చేస్తారని చెప్పారు. దేశవ్యాప్తంగా 10 వేల మంది రైతు ఉత్పత్తిదారులు సంస్థలను ఏర్పాటు చేసిందని ఎఫ్.పి.ఓ పూర్తిగా కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోనే కొనసాగుతాయని అనాన్నరు అనంతరం నెల్లూరు జిల్లా నాబార్డ్ డిడిఎం రవిసింగ్ మాట్లాడారు. ఈ సమావేశంలో డైరక్టర్లు గండి రఘురామయ్య, వన్నెపంట బాలరాఘవరెడ్డి, పెజ్జాయి కృష్ణారెడ్డి, చీమల హరి నారాయణ, పూండ్ల శ్రీనివాసులురెడ్డి, కోటంరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి, గెండి పెంచలకృష్ణా, రైతులు పాల్గొన్నారు.

## పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తాం



**కోవూరు, ఫిబ్రవరి25 ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీపై మమకారంతో వివిధ పార్టీల నుంచి పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని కోవూరు టీడీపీ ఇన్‌చార్జి పోలంరెడ్డి దినేష్‌రెడ్డి అన్నారు. కోవూరులోనేఇ నాగవరపమ్మ వీధి, లక్ష్మీనగర్, పూలతోట వీధి, జంగం వీధి ప్రాంతాల్లో ఆదివారం ప్రతి అడుగు ప్రజల కోసం 110వ రోజు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ ప్రాంతానికి చెందిన యాదవుల్లో పట్టి పట్టు కలిగిన బీద భాస్కర్‌రావు, వారి సోదరులు మోహన్, రవిలు మరికొంత మందితో పోలంరెడ్డి దినేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. వీరందరికీ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో టీడీపీ , జనసేన కూటమి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే ఒక్కసారి అవకాశం ఇచ్చిన ప్రజలు పూర్తిగా విసిగిపోయారన్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి బాబు ష్యూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, పార్టీ నేతలు కృష్ణచైతన్య, శివప్రసాద్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, బాల రవి, వెంకటేశ్వర్లు, మసూద్, జహంగీర్, పెంచలయ్య, విజయ్‌బాబు, నరసింహులు, కృష్ణారెడ్డి, శ్రీనివాసులు, హరి, వెంకటరమణమ్మ, పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## టీడీపీలోకి పలు డివిజన్లకు చెందిన నేతలు



**నెల్లూరు ఫిబ్రవరి 25, ప్రభాతవార్త-వైద్యం :** నెల్లూరు రూరల్ నియోజకర్గ పరిధిలో 17వ డివిజను వెలగచెట్టు సంగంకి చెందిన షేక్ మస్తానీ, షేక్ బీబీజాన్, షేక్ అజీర, షేక్ సుబేదా, షేక్ బషీర్, వై అజయ్, పి శివ, ఎమ్ భాస్కర్, షేక్ నస్రీన్, షేక్ షెహనా వారి మిత్రబృందం, 22వ డివిజను ఎన్‌జీఓ కాలనీకి చెందిన గెట్టిబోయిన రాజేంద్రప్రసాద్‌యాదవ్, గెట్టిబోయిన రమేష్‌యాదవ్ వారి మిత్రబృందం, 28వ డివిజను కేశవులనగర్‌కి చెందిన బి శివ, ఆర్ రవి, సి మహేంద్ర, రాజేంద్రన్, వెంకటరమణ, శేఖర్, ఉదయ్‌కుమార్ వారి మిత్రబృందం, 30వ డివిజను వైఎస్సార్‌నగర్‌కి చెందిన దర్గా బాబు, షేక్ మస్తాన్, ఎన్ పెంచలనాయుడు, పి సాంబ, కే చెంచుకృష్ణ, సిహెచ్ కృష్ణ, బి ప్రభు వారి మిత్రబృందం, ఆమంచర్ల పంచాయతీ గొట్టువారికండ్రిగకి చెందిన కూకటి పుట్టయ్య, మన్నవరం సురేష్, కూకటి వెంకటేష్, సేవజ్యోతి కాలనీకి చెందిన ఎల్ ఏడుకొండలు వారి మిత్రబృందం శనివారం నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ కిలారి వెంకటస్వామినాయుడు సమక్షంలో టీడీపీలో చేరారు. వారందరికి కోటంరెడ్డి పార్టీ కండువాలను సాదరంగా పార్టీలోకి ఆహ్వానించాడు. ఈ సందర్భంగా శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే బలంగా ఉన్న రూరల్ నియోజకవర్గ టీడీపీ జనసేనల కూటమి ఈ చేరికలతో మరింత బలోపేతం అవుతోందన్నాడు. రాష్ట్ర భవిష్యత్తు బాగుండాలంటే చంద్రబాబు సీఎం కావాలన్నాడు. వైసీపీ ప్రభుత్వంలో నిత్యావసర వస్తువుల ధరలు, కరంటు, బస్సు చార్జీలు విపరీతంగా పెరిగిపోయాయన్నాడు. విద్యుత్‌బిల్లులు పట్టుకుంటే షాక్ కొడుతుందన్నాడు. యువతకు ఉద్యోగాలు రావాలన్నా, అభివృద్ధి, సంక్షేమం జరగాలన్నా టీడీపీ అధికారంలోకి రావాలన్నాడు. చంద్రబాబు సీఎం అయితే తల్లికి వందనం పేరుతో ఇంట్లో చదువుకునే ప్రతిబిడ్డకి ఏడాదికి రూ.15వేలు నేరుగా ఆతల్లికే అందుతుందన్నాడు. దీపం పేరుతో ఉచితంగా ఏడాదికి మూడు సిలిండర్లు, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తాడన్నాడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజానాయుడు, జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్, మాజీ గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ శ్రీకుర్తి రవీంద్రబాబు, సుధాకర్‌రెడ్డి, వళ్లం విజయ్, ఊటుకూర దత్తాత్రేయ, పంట్రంగి అజయ్, ఉయ్యాల రవీంద్ర, గుంజి శ్రీనివాసులు, చెంచురామయ్య, బుజ్జమ్మ, వల్లెపు బాబు, మలినేని వేణునాయుడు, వాకా వెంకటేశ్వర్లు జెడ్పీకోఆప్షన్ సభ్యుడు షేక్ అల్లాబక్షు, సాదినేని వెంకటేశ్వర్లునాయుడు, వేమినేని మురళి, నెల్లూరు అశోక్, గూటూరు భాస్కర్‌నాయుడు, సాయిబాబా, కోటిరెడ్డి, యానాదిరెడ్డి, యోగానందం, కే వెంకటసుబ్బరాజు, చంద్ర, మనోజ్‌కుమార్‌రెడ్డి, చెక్కా సాయి, దామోదర్, మునిశేఖర్‌నాయుడు, ఆకుల రాజేష్, బాలకృష్ణ, పుల్లయ్య, మహేష్, జె సుబ్బన్న, మన్నేపల్లి రఘు, బంగారు రమణయ్య, కావేరి, లత, రుక్మిణి, సుబ్బరాయుడు విగ్నేశ్వరరావు, విజయ్‌రెడ్డి, ఝాన్సీ నాయకులు, కార్యకర్తలు భారీసంఖ్యలో పాల్గొన్నారు.

## కోవూరు నియోజకవర్గం మాఫియాల మయం

**కోవూరు, ఫిబ్రవరి25 ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలో ఎక్కడ చూసినా ఎటు చూసినా మాఫియాల మయమే తప్ప అభివృద్ధి గురించి పట్టించుకునే నాథుడే లేదని కోవూరు టీడీపీ ఇన్‌చార్జి దినేష్‌రెడ్డి అన్నారు. ప్రతి అడుగు ప్రజల కోసం భాగంగా కోవూరు పంచాయతీలోని పలు ప్రాంతాల్లో ఆదివారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గంలో కాంట్రాక్టర్లు



ఏ పనులు చేపట్టాలన్నా ఎమ్మెల్యేకు పర్సంటేజీలు ముట్ట జెప్పాల్సి ఉందన్నారు. ప్రకృతి వనరులైన ఇసుక, మట్టి, గ్రావెల్ అక్రమ రవాణా అవుతున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యారన్నారు. ఇప్పటికే ప్రజలు ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలపై పూర్తిగా ఆగ్రహంలో ఉన్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడిని గద్దెనెక్కించేందుకు ఇప్పటికే ప్రజలు నిర్ణయించుకున్నారన్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఈ పథకాలు ప్రజలను, మహిళలను ఎంతగానో ఆకట్టుకుంటున్నాయన్నారు. ఈ ప్రతి అడుగు ప్రజల కోసం కార్యక్రమంలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు సమస్యల హరాన్ని తమకు వివరిస్తూనే ఉన్నారన్నారు. రానున్నది టీడీపీ, జనసేన ప్రభుత్వమేనని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, పార్టీ నేతలు కృష్ణచైతన్య, శివప్రసాద్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, బాల రవి, వెంకటేశ్వర్లు, మసూద్, జహంగీర్, పెంచలయ్య, విజయ్‌బాబు, నరసింహులు, కృష్ణారెడ్డి, శ్రీనివాసులు, హరి, వెంకటరమణమ్మ, పెద్ద సంఖ్యలో నేతలు, కార్యకర్తలు ఉన్నారు.

## అపోలోలో సిరామిక్ ఇంప్లాంట్స్




**నెల్లూరు ఫిబ్రవరి 25, ప్రభాతవార్త-వైద్యం :** మోకాలి మార్పిడి శస్త్రచికిత్సలో తమ ఆసుపత్రిలో సిరామిక్ ఇంప్లాంట్స్ అనే అధునాతన వైద్యాన్ని, తొలిసారిగా అందుబాటులోకి తీసుకొచ్చామని అపోలో ఆసుపత్రి సీనియర్ కన్సల్టెంట్, జాయింట్ రీప్లేమెంట్, ఆర్థోస్కోపి సర్జన్ వైద్యుడు మదన్‌మోహన్‌రెడ్డి తెలిపాడు. ఆదివారం నగరంలోని చిల్డ్రన్స్‌పార్కు సమీపంలో ఉన్న అపోలో ఆసుపత్రిలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోకాలి శస్త్రచికిత్సల్లో సిరామిక్ మోకాలి మార్పిడిని చేయించుకోవడం, నూటికి నూరుశాతం సురక్షతమన్నాడు. ఇప్పటివరకు వివిధరకాల్లో మోకాలిమార్పిడి చికిత్సల్లో మోకీలువద్ద అమర్చే ఇంప్లాంట్స్ గోల్డ్, సిల్వర్‌తో తయారుచేసేవి వాడేవారన్నారు. అయితే అవి కొద్ది సంవత్సరాల తరువాత ఇన్‌ఫెక్షన్ అయ్యే అవకాశాలు ఉన్నాయని ఆయన తెలిపాడు. దీనిపై దృష్టి సారించిన అపోలో ఆసుపత్రి సంస్థ పూర్తిస్థాయి నూరుశాతం సురక్షితమైన ఇంప్లాంట్స్‌ని తీసుకొచ్చే దిశగా ఈ సిరామిక్ ఇంప్లాంట్‌ని తీసుకురావడం జరిగిందని వివరించాడు. సిరామిక్ ఇంప్లాంట్ వందశాతం సురక్షితమైందని, ఎన్నిఏళ్ళు గడచినా సిరామిక్ ఇంప్లాంట్స్ ఇన్‌ఫెక్షన్‌కి గురికాదని మదన్ వెల్లడించాడు. సాధారణ ఇంప్లాంట్స్ కంటే సిరామిక్ ఇంప్లాంట్స్ జీవితకాలం చాలా ఎక్కువని ఆయనన్నాడు. ఎన్నిఏళ్ళు గడచినా తడిగానే ఉంటూ రోగి జీవన ప్రమాణాన్ని మెరుగుపరుస్తుందని తెలియచేశాడు. ఈ సిరామిక్ ఇంప్లాంట్ నేటి నుంచి అపోలోలో అందుబాటులో ఉంటుందన్నాడు. ఈ సమావేశంలో ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ పమ్మి కార్తిక్‌రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ ఆదిత్య, డాక్టర్ షాహుల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు రక్షణ టీడీపీతోనే



**నెల్లూరు ఫిబ్రవరి 25, ప్రభాతవార్త-వైద్యం :** రాష్ట్రంలో ప్రజలకు రక్షణ లేకుండాపోయిందని, వారి కాపాడుకునే బాధ్యత టీడీపీతోనే సాధ్యం అవుతుందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ అబ్దుల్‌అజీజ్ తెలిపారు. ఆదివారం నగరంలోని 54వ డివిజనులో ఇస్లాంపేటలో అబ్దుల్‌అజీజ్ బాబుష్యూరిటీ - భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో పాల్గొని, ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీచేసి నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరాడు. రాబోయే రోజుల్లో ప్రజలను కాపాడుకునే బాధ్యత టీడీపీ చంద్రబాబునాయుడు తీసుకుంటాడన్నాడు. సంక్షేమం, అభివృద్ధి రెండు అమలైతేనే ఆర్థికవ్యవస్థ బలపడి పేదరిక నిర్మూలన జరుగుతుందని, రెండింటినీ కేవలం నారా చంద్రబాబు మాత్రమే అమలు చేయగలడన్నాడు. ఈ కార్యక్రమంలో జహీర్, షాహీద్ తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్ఆర్ ట్రస్ట్‌లో నేడు శారదమ్మ వర్ధంతి

**అల్లూరు, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** దేవిరెడ్డి శారద ఛారిటబుల్ ట్రస్ట్ నందు సోమవారం శారదమ్మ వర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తున్నామని ట్రస్ట్ సభ్యులు దేవిరెడ్డి దశరథరామిరెడ్డి, ట్రస్ట్ అడ్మిన్ మేనేజర్ అనిల్‌కుమార్‌రెడ్డిలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డిఎస్ఆర్ ట్రస్ట్‌లో శారదమ్మ వర్ధంతి సందర్భంగా మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు. అల్లూరు మండలంలోని రక్తదాతలు ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేయాలని కోరారు. రక్తదానం చేయడం వల్ల మరోకరి ప్రాణాలు కాపాడినవారవుతారన్నారు. ఈ శిబిరాన్ని సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ట్రస్ట్ ఆవరణలో నిర్వహిస్తున్నామని తెలిపారు.

## కోడిపందెం స్థావరంపై రూరల్ సిఐ దాడులు

**కావలి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** కావలి మండలం చెంచుగానిపాళెం గ్రామ పొలాలలో నిర్వహిస్తున్న కోడిపందెం స్థావరంపై కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసరావుగౌడ్ పోలీస్ సిబ్బందితో ఆదివారం ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడులలో నలుగురిని అరెస్ట్ చేశారు. మూడు కోడిపుంజులను, 2 వేల 480 రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నట్లు సిఐ శ్రీనివాసరావుగౌడ్ తెలిపారు.

## పేదలకు దుప్పట్లు వితరణ చేసిన సంయుక్త సేవా సంస్థ



**కావలి రూరల్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** సంయుక్త సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు గంగపట్నం సురేంద్ర ఆధ్వర్యంలో కావలి ముసునూరుకు చెందిన మదమంచి సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి సతీమణి లక్ష్మి ఆదివారం కావలి సమీపంలోని బుడమగుంట గిరిజనులకు, సంయుక్త సంరక్షణలో వున్న పిల్లలకు మొత్తం 150 మందికి దుప్పట్లు వితరణ, అన్నదానం చేశారు. ఈ సందర్భంగా గంగపట్నం సురేంద్ర మాట్లాడుతూ సంయుక్త సేవా సంస్థ ద్వారా పేదలకు, సంస్థ సంరక్షణలో వున్న పిల్లల ఆకలి తీర్చడమే కాకుండా దుప్పట్లు కూడా వితరణ చేయడం చాలా సంతోషంగా వుందన్నారు. దాత లక్ష్మికి సంయుక్త సేవా సంస్థ ద్వారా ధన్యవాదాలు తెలిపారు. స్వర్గీయ మదమంచి సత్యనారాయణ ఆత్మకు శాంతిచేకూరాలని కోరారు. ఈ కార్యక్రమంలో దాత కుటుంబ సభ్యులు రామాంజనేయులు, సంస్థ సభ్యులు అజిత్‌బాబు, యం.వి.ప్రసాదరావు, సురేష్, క్యాటరింగ్ అధినేత సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు మహిళలకు న్యాయం.. వీఓఏను విధుల నుండి తొలగింపు

**తోటపల్లిగూడూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :** మండలంలోని నరకూరు గ్రామ హరిజనవాడకి సంబందించిన పలువురు మహిళలు స్వయం సహాయక మహిళా పొదుపు సంఘంలో చేరారు. ఈ సంఘంలో పొదుపు సొమ్ము కావచ్చు, రుణాలకు సంబంధించి కావచ్చు సుమారు కోటి రూపాయలు మాయం అయ్యాయి. దీనికి సంబంధించి బాధితులు సంబంధిత అధికారుల చుట్టూ మూడు నెలల నుండి తిరుగుతున్నా పరిష్కారం కాలేదు. ఏపీఎం, ఏసీ, పీడీ, కలెక్టర్ సంబంధిత అధికారులకు అర్జీలు ఇచ్చినా ప్రయోజనం కలగలేదు. ఈ సంఘంలో ఏడు పొదుపు సంఘాలున్నాయి. ఆయా సంఘాలకు చెందిన మహిళలు మీడియాను ఆశ్రయించారు. శుక్రవారం ప్రాజెక్టు డైరక్టర్‌ను కలిసి వివరణ తీసుకుని వార్తను ప్రసారం చేశారు. అలాగే బాధితులను తీసుకెళ్లి కలెక్టర్ సంబంధిత అధికారులకు అర్జీలను రిజిస్టర్ పోస్టు చేశారు. అంతే కాకుండా జగనన్న హెల్ఫ్ డెస్క్ ద్వారా సంబంధిత అధికారులపై కంప్లైంట్ ఇచ్చారు. దాంతో స్పందించిన ఏసీ శ్రీనివాసులు నరకూరు గ్రామ సచివాలయానికి శనివారం వచ్చి మహిళలతో సమావేశం ఏర్పాటు చేశారు. విచారణలో జరిగిన మోసం బట్టబయలైంది. దాంతో సంబంధిత వీఓఏ సాదేపల్లి సునీతను విధుల నుండి తొలగించారు. అంతే కాకుండా విధి నిర్వహణను నిర్లక్ష్యం చేసిన వెలుగు సీసీ రమణయ్యపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. నష్టపోయిన గ్రూపు సభ్యులకు రెవెన్యూ రికవరి యాక్ట్ ప్రకారం సంబంధిత గ్రూపు సభ్యులకు సొమ్మును రికవరి చేసి ఇస్తామని హామీ ఇచ్చారు. అవినీతికి పాల్పడిన సాదేపల్లి సునీతపై చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని తెలిపారు.

## వైసిపికి రాజీనామా చేసిన యర్రంరెడ్డి



**బుచ్చి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త** సీనియర్‌నాయకులు పెన్నా డెల్టా ప్రాజక్టు మాజీ చైర్మన్ యర్రంరెడ్డి గోవర్దన్‌రెడ్డి వైసిపికి రాజీనామా చేశారు. అలాగే వవ్వేరు బ్యాంకు చైర్మన్ పదవికి కూడా ఆయన రాజీనామా చేస్తు రాజీనామా పత్రాన్ని సిఇఒకి పంపి స్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన స్వగ్రహంలో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు నేను తెలుగుదేశం పార్టీ ఆవిర్భవం నుండి పార్టీలో ఉన్నాను. 1994లో మిత్రపక్షం అభ్యర్ధిగా జక్కా వెంకన్న అల్లూరు నియోజవకర్గంలో పోటీ చేయగా ఆయన గెలుపుకోసం విశేషంగా కృషి చేశానని చెప్పారు.నారాజకీయ గురువు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి నాయకత్వంలో బుచ్చిరెడ్డిపాళెం మండలంలో టిడిపిని బలోపేతం చేయడం జరిగిందనిచెప్పారు . అల్లూరు నియోజకవర్గం పరిధిలో 1999 ఆదాల ప్రభాకర్‌రెడ్డి విజయం కోసం కృషి చేశానని చెప్పారు. కోవూరు నియోజకవర్గం పరిధిలో 1999లో ప్రసన్నకుమార్‌రెడ్డి విజయం కృషి చేశానని చెప్పారు. ప్రసన్నకుమార్‌రెడ్డి టిడిపి నుండి వెళ్లి పోయిన తరువాత తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జిగా చంద్రబాబునాయుడు నన్ను నియమించారని చెప్పారు. అలాగే 2014లో కోవూరు నియోజకవర్గంలో టిడిపి విజయం కోసం కృషి చేయడం జరిగిందని అన్నారు. పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డిని గెలిపించడం జరిగిందని చెప్పారు. పోలంరెడ్డి కూడా తనవంతు సహకారం అందించారు. 2019లో పోలంరెడ్డి ఓడిపోయారు. స్దానిక సంస్దల ఎన్నికలలో చిన్న అభిప్రాయాల వల్ల వైసిపిలో చేరి జడ్‌పిటిసి సూరా ప్రతిమను ,ఎంపిపిని గెలిపించడం జరిగిందని అన్నారు. ప్రసన్నకుమారెడ్డి ఆహ్వానం మీరకు పార్టీలో చేరాను. అప్పట్లో వవ్వేరు బ్యాంకుపైన చైర్మన్ పైన ఆరోపణలు రావడంతో ఆయన రాజీనామా చేయడం,తరువాత నన్ను వవ్వేరు బ్యాంకు చైర్మన్ చేయడం జరిగిందిని అన్నారు. బ్యాంకును ఒకగాడిలో పెట్టడం జరిగింది.నేను ఏ పార్టీలో ఉన్నా చిత్తశుద్దితో పని చేస్తానని చెప్పారు.నేను పార్టీకి సేవ చేయాలని అనుకున్నా వైసిపిలో నన్ను పూర్తి స్దాయిలో ఉపయోగించుకోలేకపోయారని అన్నారు. వైసిపిలో ఇమడలేకనే పార్టీ రాజీనామా చేస్తున్నానని చెప్పారు. అలాగే వవ్వేరు బ్యాంకు చైర్మన్ పదవికి కూడా రాజీనామా చేస్తున్నట్లు ఆయన తెలిపారు.పార్టీ నన్ను ఉపయోగించుకోవడంలో విఫలమైంది.విధిలేని పరిస్థితిలలో రాజీనామా చేస్తున్నానని చెప్పారు. త్వరలో ఏ పార్టీలోకి వెళ్లిది చెబుతానని అన్నారు.ప్రతి పార్టీలో నాకు మిత్రులు ఉన్నారు.వారందరి సహకారంతో ఏపార్టీలోకి వెళ్లిది చెబుతానని ఆయన స్పష్టం చేశారు.

## వైసిపికి జొన్నవాడ మాజీ చైర్మన్ పుట్టా రాజీనామా



**బుచ్చి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త** వైసిపి పార్టీకి జొన్నవాడ దేవ స్దానం మాజీ చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యంనాయుడు రాజీ నామా చేస్తున్నట్లు ప్రకటించారు. పార్టీలో చేరినప్పటి నుండి ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి అన్ని విదాలా సహాయ సహకారాలు అందించారు. జొన్నవాడ దేవస్దానం చైర్మన్‌గా ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి సహకారంతో అభివృద్దిచేశాను.మహాకుంభాభిషేకం, కోటి కుంకుమార్చన వంటి కార్యక్రమాలు దాతల సహకారంతో అద్భుతంగా చేశానని ఆయన తెలిపారు. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి,ప్రశాంతమ్మ, హైదరాబాద్‌కు చెందిన కొలను రాజారెడ్డి, పూజితమ్మలు కూడా పూర్తి స్దాయిలో సహాయసహకారాలు అందించారని చెప్పారు. వల్లూరు రవీంద్రరెడ్డి, కామాక్షమ్మ, మరియు హైదరాబాద్‌కు చెందిన మల్లికార్జునరెడ్డి ,వెంకురెడ్డి అనేక మంది దాతలు పూర్తి స్దాయిలో సహకరించారు. దేవస్దానం అబివృద్దికి మా దంపతులు పూర్తి స్దాయిలో కృషిచేశాం, నావ్యక్తి గత కారణాల వల్ల వైసిపికి రాజీనామా చేస్తున్నాను. నా శ్రీమతి పుట్టా లక్ష్మీ కాంతమ్మ కౌన్సిలర్‌గా ఉన్నారు.వైసిపి పార్టీ నాకు ఎంతో మేలు చేసింది. నాస్నేహితులు,నాశ్రేయోభిలాషులు అందరు నన్ను అపార్దం చేసుకోవద్దని కోరారు.రాజీనామా లేఖను శాసనసభ్యులకు పంపిస్తున్నట్లు తెలిపారు.

## సాంప్రదాయబద్దంగా శంకుస్థాపన



**కోవూరు,ఫిబ్రవరి25 ప్రభాతవార్త** : కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రాంగణంలో మాఘమాస పర్వదినాన్ని పురస్కరించుకుని పచ్చిపాల రామనాథమ్మ ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో 3.50 లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న సరస్వతి విగ్రహ మందిరంకు శంకుస్థాపన కార్యక్రమాన్ని సాంప్రదాయబద్దంగా చేపట్టారు. ట్రస్టు చైర్మన్ రాధాకృష్ణారెడ్డి, కార్యదర్శి మల్లికార్జున్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, జగదీష్, శేఖర్‌స్వామి, తదితరులు ఉన్నారు.

## జిల్లా కబడ్డీ జట్లకు ఎంపికలు



**కోవూరు,ఫిబ్రవరి25 ప్రభాతవార్త** : కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ నేతాజీనగర్‌లో ఉన్న వైకెఆర్‌అండ్‌కే డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో మార్చి నెల 8,9,10 తేదీల్లో నిర్వహించనున్న 70వ అంతర్ జిల్లాల పురుషుల చాంపియన్ షిప్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ పోటీలకు సంబంధించి జిల్లా కబడ్డీ పురుషుల జట్టును ఎంపిక చేసేందుకు గానూ ఆదివారం పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఎంపికలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికిమాజీ కబాడ్డీ అసోషియేషన్ కార్యదర్శి లవకుమారే ముఖ్యఅతిథులుగాహాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరు మండలం అంటేనే క్రీడలకు పుట్టినిల్లు అని, అదేవిధంగా కబడ్డీ కోవూరు జట్టు అంటే రాష్ట్రస్థాయిలో కూడా మంచి పేరు ప్రఖ్యాతలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఎంపికైన క్రీడాకారులు క్రమం తప్పకుండా ప్రాక్టీస్ చేసి మార్చి నెలలో జరగనున్న అంతర్ జిల్లాల కబడ్డీ పోటీల్లో నెల్లూరు జిల్లాకు మరింత పేరు ప్రఖ్యాతలు తేవాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి జె. విజయానందం, ఉపాధ్యక్షుడు డేవిడ్ జాన్సన్,, ఉపాధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, లక్ష్మీకాంతం,పిఇటిలు రాజా, బాబు,సీనియర్ న్యాయవాది ప్రసాద్, తదితరులున్నారు. సీనియర్ క్రీడాకారులు, క్రీడాభిమానులు ఉన్నారు.

## ఆకట్టుకున్న రవీంద్ర భారతి సైన్స్‌ఎక్స్పో



**నెల్లూరు,ఫిబ్రవరి25 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక నవాబుపేటలోని రవీంద్ర భారతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సైన్స్‌ఎక్స్పోను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా డికెడిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గిరి, వైద్య కళాశాల ఐసి ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ మస్తాన్‌భాష,నీటి పారుదలశాఖ ఈఈ వెంకటేశ్వర్లు ,జిల్లా జోనల్ ఇన్‌చార్జ్ శ్రీహరి, డీన్ శ్రీనివాసులురెడ్డి లు పాల్గొని జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని లాంచనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను ఇటువంటి కార్యక్రమాల నిర్వహణ ద్వారా వెలికి తీయవచ్చన్నారు. నేటి బాలలే రేపటి శాస్త్రవేత్తలని చిన్నారుల్లో సైన్స్ పట్ల అవగాహన పెంపొందేలా చేయటం అందరి బాధ్యత అని పేర్కొన్నారు. ప్రస్తుతం నూతన ఆవిష్కరణలను ఆవిష్కరించిన చిన్నారులు రానున్న రోజుల్లో మరిన్ని నూతన ఆలోచనలు చేయ్యాలని కోరారు. అనంతరం ప్రదర్శనను తిలకించి ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నిరుపమ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మయ్య దంపతులుకు ఆత్మీయ సన్మానం



**కందుకూరు ఫిబ్రవరి 25, ప్రభాతవార్త** పంచాయతీరాజ్ విశ్రాంత ఉద్యోగి పోలిచెర్ల బ్రహ్మయ్య సేవలు ప్రశంసనీయమని వలేటివారిపాలెం ఎంపీడీవో రఫీక్ అహ్మద్, విశ్రాంత ఎంపీడీవో కె.మాలకొండయ్యలు అన్నారు.వలేటివారిపాలెం మండల గ్రామీణ నీటిసరఫరా విభాగంలో బోర్ మెకానిక్ గా పనిచేస్తున్న బ్రహ్మయ్య జనవరి 31న పదవీ విరమణ చేశారు. దీంతో ఆదివారం కందుకూరు రజకఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బ్రహ్మయ్య దంపతులకు ఆత్మీయ సన్మానం జరిగింది.కందుకూరు 60అడుగుల రోడ్‌లోని ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి రజక ఉద్యోగ సంఘ అధ్యక్షుడు కొచ్చర్ల వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.ముఖ్యఅతిధిగా ఎంపీడీవోలు రఫీక్ అహ్మద్,కె.మాలకొండయ్యలు హాజరుకాగా ప్రత్యేక అతిధిగా కందుకూరు మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు హాజరయ్యారు.ఈ సందర ్భంగా ఎంపీడీవోలు మాట్లాడుతూ బ్రహ్మయ్య విధినిర్వహణలో ఎదురైన సంఘటనలు గుర్తుచేశారు.ఎండాకాలంలో ఆయన సేవలు కీలకమైనవన్నారు.విధినిర్వహణ పట్ల ఆయన నిబద్ధత కలిగిన వ్యక్తి అని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఉప్పుటూరి శ్రీనివాసరావు అన్నారు.ఉపాధ్యాయ సంఘనేత కండ్లగుంట మోహనరావు మాట్లాడుతూ సన్మాన కార్యక్రమానికి సహకరించిన సహచరులందరికి కృతజ్ఞతలన్నారు.మరో ఉపాధ్యాయ సంఘనేత కల్లగుంట యల్లమంద మాట్లాడుతూఈ సన్మాన కార్యక్రమం రజక ఉద్యోగులుకు స్ఫూర్తిదాయకం అన్నారు.సీనియర్ జర్నలిస్టు రమణయ్య,వార్డెన్ శ్రీనివా సరా వు,ఉపాధ్యాయులు కొచ్చర్ల రవికుమార్,కండ్లగుంట శ్రీనివాసులు,మంచకలపాటి వెంకటేశ్వర్లు,బాలకృష్ణ సేల్స్ ట్యాక్స్ వెంకటేశ్వ ర్లు,లెక్చరర్ బొప్పరాజు కాశీరత్నం,బాబూరావు, వెటర్నరీ ఉద్యోగి అనుపమ, పొన్న లూరు హైస్కూలు జూనియర్ అసిస్టెంటు సురేష్ తదితరులు పాల్గొన్నారు. సభానంతరం బ్రహ్మయ్యఅరుణ దంపతులకు అతిధులంతా శాలువా కప్పి సన్మానించారు.

## ప్రతి ఆర్యవైశ్య వ్యక్తికి వెన్నంటి వుంటా



**పొదలకూరు ఫిబ్రవరి 25 ప్రభాతవార్త** ప్రతి ఆర్యవైశ్య వ్యక్తికి రూరల్ పరిధిలో వెన్నంటి ఉంటానని ఏ ఆపద వచ్చినా కష్టం వాటిల్లినా నష్టం జరిగినా చివరకు అంతిమ సంస్కారాలకు సైతం అండగా ఉంటానని నూతనంగా రూరల్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన అమర్తలూరు చెంచయ్య పేర్కొన్నారు. పొదలకూరు పట్టణంలోని ఆదివారం స్థానిక బోగోలు కృష్ణారెడ్డి కళ్యాణ మండపంలో జిల్లా రూరల్ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ కార్యక్రమంలో ప్రమాణస్వీకారంచేసిన అనంతరం ఆయన మాట్లాడుతు ప్రతి ఒక్క ఆర్యవైశ్యుడు గర్వంగా బ్రతకాలని ఏ ఆపద వచ్చినా తాను ఆ ఆర్యవైశ్యునికి కుటుంబానికి అండగా ఉంటానని ఎక్కడ కష్టం వాటిల్లినా పిలిస్తే పలుకుతానని వాగ్దానం చేశారు.ఆర్యవైశ్యులు ఎంతో నిజాయితీగా నిబద్ధతగా వ్యాపార ం చేస్తు ఎవ్వరి పని వారు చేసుకుంటు వెళుతుంటారని అటువంటి వారికి ఆర్యవైశ్య సంఘాలు ఎటువంటి ఇబ్బందులు కష్టాలు ఎదురైనా ఆదుకునేందుకు తాము సిద్దంగా ఉంటామని ప్రకటించారు. పొదలకూరు పట్టణంలో అమర్తలూరు చెంచయ్య ఆద్వర్యంలో ఆర్యవైశ్యుల భారీ ర్యాలీ నిర్వహం చారు .ఈకార్యక్రమానికి సుమారు 8 వందల మంది పాల్గొన్నారు. వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారిని దర్శనం చేసుకున్న అనంతరం బాణా సంచా మేతతో జై వాసమాంబా అంటు బయలు దేరిన ర్యాలీ ప్రమాణ స్వీకారోత్స వ ఘట్టానికి ఏర్పాటు చేసిన సభాప్రాంగణానికి పూల వర్షంతో వైశ్యుల ఐక్యత వర్ధిలాలి అంటు హోరెత్తే నినాదాలతో అమర్తలూరు చెంచయ్య వెంట వందలాది మంది పాల్గోని ప్రమాణస్వీకారోత్స వాన్ని తిలకించారు.

## ఘనంగా హిమాలయ వార్షికోత్సవ వేడుకలు



**నెల్లూరు,ఫిబ్రవరి25 ప్రభాతవార్త-విద్య** హిమాలయ స్కూల్ వార్షికోత్స వ వేడుకలను ఆదివారం నగరంలోని స్థానిక కస్తూరిభా కళాశాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో ముఖ్యఅతిధిగా తూరు ్ప రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. హిమాలయ స్కూల్ వారి ్షకోత్స వ వేడుకల్లో ముఖ్యఅతిధిగా పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. హిమాలయ విద్యాసంస్థల కరస్పాండెంట్ శ్రీధర్ ఉత్ ్తమ విద్యను విద్యార్థులకు అందించటంతో ముందు వరుసలో ఉంటారని పేర్కొన్నారు. విద్యార్థుల్లో తల్లిదండ్రులు ధైర్యసాహసాలను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్న వయస్సు నుండే విద్యార్థుల్లో సమస్యలను ఎదుర్కొనే మనస్తత్వాన్ని పెంచేలా చూడాలన్నారు. క్రమశిక్షణతో రాణించిన వారికి ఉపాధి అవకాశాలు కూడా మెండుగాఉన్నాయన్నారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ శ్రీధర్ మాట్లాడుతు ఇటువంటి కార్యక్రమాల నిర్వహణద్వారా చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభ భహిర్గతం అవుతుందన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, వారిలో సోదర భావం , సమాజం పట్ల ప్రేమ ఉండాలన్నారు. అనంతరం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. తొలుత పాఠశాలల యాజమాన్యం ఎమ్మెల్సీ చంద్రశేఖర్‌రెడ్డిని పుష్పగుచ్చాలు అందించి ,శాలువాలతో ఘనంగా సత్కరించింది. అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్ధుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.23.75కోట్లతో క్రిటికల్ కేర్‌బ్లాక్‌ను ప్రారంభించిన మోదీ




**నెల్లూరు ఫిబ్రవరి 25, ప్రభాతవార్త-వైద్యం** దుర్గామిట్టలో ఉన్న ఏసీ సుబ్బారెడ్డి సర్వజన ప్రభుత్వపెద్దాసుపత్రిలోని మెడికల్ కళాశాలలో, ఆదివారం రూ.23,75కోట్లతో నిర్మించనున్న 50పడకల క్రిటికల్ కేర్ బ్లాక్‌ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ గుజరాత్‌లోని రాజ్‌కోట్ నుంచి వర్చ్యువల్‌గా ప్రారంభించాడు. ఈ నిర్మాణాన్ని 46204 చదరపు అడుగుల్లో నిర్మించనున్న ఈబ్లాక్‌కి కేంద్రం 60శాతం, రాష్ట్రప్రభుత్వం 40శాతం నిధులను కేటాయిస్తున్నట్లు మోదీ తెలిపాడు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, ఇన్‌చార్జ్ కలెక్టర్ వికాస్‌మర్మత్ పెద్దాసుపత్రి సూపరింటెండెంట్ సిద్దానాయక్, డిఎంహెచ్‌ఓ డాక్టర్ మల్లి పెంచలయ్య, హాస్పిటల్ అభివృద్ధి కమిటీ చైర్‌పర్సన్ కాకుటూరి లక్ష్మీసునంద, వైద్యులు, ప్రొఫెసర్లు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

## టిడిపి టికెట్టు దక్కడంతో కాకర్ల గ్రామంలో సంబరాలు జరుపుకున్న గ్రామస్తులు



ఉదయగిరి,ఫిబ్రవరి25,ప్రభాతవార్త అనుకున్నట్టుగా నియోజకవర్గంలోని అందరి ఆశీర్వాదాలు లభించి వారి దీవెనలు ఫలించి కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత కాకర్ల సురేష్‌ను తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శాసనసభ అభ్యర్ధిగా ప్రకటించింది.ఎవరు తన గురించి విమర్శలు చేసినా పట్టించుకోకుండా అందరికీ అజాత శత్రువుగా ఉన్న కాకర్ల సురేష్ విద్యావంతుడు,ప్రజల అభివృద్ధికి పాటుపడగల యువకుడు,సేవా కార్యక్రమాల్లో గత రెండు సంవత్సరాల నుండి ప్రజలకు అందుబాటులో ఉంటున్న కాకర్ల సురేష్‌ను నారా చంద్రబాబునాయుడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్ధిగా ప్రకటించడం శుభసూచకమని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఎవరు ఏమి అనుకున్నా తొనకక,బెనకక తన పని తాను చేసుకుంటూ ప్రజల గుండెల్లో పదిలమైన స్థానాన్ని ఏర్పరుచుకున్న కాకర్ల సురేష్ రాబోయే ఎన్నికల్లో ఎలాంటి వ్యూహాలు పన్ని ప్రత్యర్ధుల మీద విజయం సాధిస్తాడో వేచి చూడాలి.

## బిల్లులు రాక కాంట్రాక్టర్లు ఆత్మహత్యలు



**నెల్లూరు ఫిబ్రవరి 25, ప్రభాతవార్త-వైద్యం** జగన్ సీఎంగా బాద్యతలు చేపట్టిన నాలుగ్గురేళ్లలో వంద లాదిమంది కాంట్రాక్టర్లు చేసిన పనులకు బిల్లులురాక ఆత్మహత్యలు చేసుకున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆనం వెంకటరమణారెడ్డి తెలిపాడు. ఆదివారం నగరంలోని తెదేపా జిల్లా కేంద్ర కార్యాలయంలో వెంకటరమణారెడ్డి విలేఖరుల సమావేశం నిర్వహించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ అవసరాలకోసం చిన్నచిన్న పనులు చేసిన కాంట్రాక్టర్లు, సామాగ్రి సరఫరాచేసిన వైసీపీ కార్యకర్తలు దాదాపు 20 లక్షలమంది ఉన్నారని తెలిపాడు వారందరూ ప్రభుత్వం చెప్పగానే వెనుకాముందు ఆలోచన లేకుండా వడ్డీలకి అప్పులుతెచ్చి రోడ్డు వేయడం, విద్యుత్, నీటిసరఫరా తదితర అనేకపనులు చేశారన్నాడు. అయితే వీరందరికి ఇప్పటివరకుఊ బిల్లులు ఇవ్వలేదని ఆనం ఆరోపించాడు. 3 నుంచి 4లక్షలమంది కాంట్రాక్టర్లు, సప్లయర్లు తమ ఆస్తులు సైతం అమ్మి దివాళా తీశారన్నాడు. పెళ్ళాం తాళిబొట్టును అమ్మి అప్పులు చెల్లించిన కాంట్రాక్టర్లు ఉన్నారన్నాడు. తనకు తెలిసి ఈ ఒక్క నెల్లూరు నగరంలోనే బిల్లులురాక అప్పులు తీర్చలేక 10 మంది కాంట్రాక్టర్లు ఆత్మహత్య చేసుకున్నారని వివరించాడు. జగన్‌కి ఆయన ఇద్దరు బిడ్డలతోపాటు, మరో ముగ్గురు బిడ్డలున్నారని తెలిపాడు. పిఎల్ఆర్ కనస్ట్రక్షన్స్ అధినేత మిధున్‌రెడ్డి, రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అధినేత పొంగులేటి శ్రీనివాసరెడ్డి, షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ అధినేత విశ్వేశ్వరరెడ్డి ఈముగ్గురు జగన్‌కి ముద్దుబిడ్డల న్నాడు. వీరు బిల్లులు పంపించిన 3నెలల్లోనే ప్రభుత్వం కోట్లాది రూపాయలు అడ్డదారిన చెల్లించిందన్నాడు. ఈ విషయాలు తాను చెప్పడంలేదని ఆడిట్ అభ్యంతరాల్లో తెలిసిందని వెంకటరమణారెడ్డి తెలియచేశాడు. అలాగే కాగ్ ఈ విషయాలపై తన నివేదికలో జగన్‌ని కడిగిపారేసిందని చెప్పాడు. అంతేకాకుండా పిఎల్ఆర్ బ్యాలన్స్‌షీట్ చూస్తే అందులోనే 3నెలల్లో బిల్లులు ఇచ్చినట్లు స్పష్టంగా ఉందని ఆయన అన్నాడు. సిగ్గులేకుండా రూల్స్ ప్రకారం కాకుండా అడ్డగోలుగా బిల్లులు చేసిన చెల్లింపులపై టీడీపీ అధికారంలోకి రాగానే విచారణ చేపడతామని ఆనం స్పష్టంచేశాడు. జగన్‌కి బుద్ధుంటే పనులు చేసిన వైసీపీ కార్యకర్తలైన కాంట్రాక్టర్లకి బిల్లులు చెల్లించి అప్పుడు మాత్రమే సిద్ధం సభలు జరుపుకోవాలని ఎద్దేవాచేశాడు.

మాజీమంత్రి, నగర ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌యాదవ్ చీటీ నెల్లూరులో చిరిగిపోవడం ఖాయమనే, ఆయనని నర్సారావుపేటకి సీఎం జగన్ బదిలీ చేశాడని ఆనం ఆరోపించాడు. అనిల్‌కుమార్ తెలిపినట్లు మాజీ మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు అడ్డదారిన సంపాదించలేదని కష్టపడి ఒకొక్క మెట్టు ఎక్కుతూ పెద్దవారైయ్యారన్నాడు. అనిల్‌లాగా ప్రభుత్వం అధికారాన్ని అడ్డుపెట్టుకుని వందలాది కోట్ల విలువైన ఆస్తులను పోగేసుకోలేదన్నాడు.

## ఉదయగిరిలో గడపగడపకు కార్యక్రమం నిర్వహించిన మేకపాటి



**ఉదయగిరి,ఫిబ్రవరి25,ప్రభాతవార్త** మండలకేంద్రమైన ఉదయగిరిలోని పట్టణంలో ఉదయగిరి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భారీ జనసందోహం పాల్గొనగా వైసీపీ అభిమానులు,కార్యకర్తలు మేకపాటి రాజగోపల్‌రెడ్డికి,వారి తనయుడు మేకపాటి అభినవ్‌రెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు.గడపగడపను సందర్శించిన ఆయన ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రజల్లో వస్తున్న అభిమానం చూస్తుంటే ఉదయగిరి దద్ద మేకపాటి అడ్డా అని రుజువు చేసే విధంగా ఉందని తెలిపారు.ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా,ఎంత ధనాన్ని వెచ్చించినా మేకపాటి కుటుంబంపై ఉన్న అభిమానం,ప్రేమను ప్రజల నుండి దూరం చేయలేరని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.రాబోయే 50రోజుల్లో జరగబోయే ఎన్నికలు సంక్షేమ పథకాలకి,పెత్తనదారులకి మధ్య జరుగుతున్న పోటీ అని ప్రజలు ప్రత్యర్ధులు చెప్పే ప్రలోభాలకు లోబడి మోసపోవద్దని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు వెంకటేశ్వర్లు రెడ్డి,అక్కుల్‌రెడ్డి,షేక్.ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర పరిస్థితులు అస్తవ్యస్తం



**నెల్లూరు ఫిబ్రవరి 25, ప్రభాతవార్త-వైద్యం** ప్రస్తుత రాష్ట్ర పరిస్థితులు జగన్ పరిపాలతో అస్తవ్యస్తంగా ఉన్నాయని, వాటిని రాష్ట్ర స్థితిగతులు గాడిలో పాడాలంటే చంద్రబాబునాయుడు పాలన అవసరమని తెలుగుదేశం పార్టీ మాజీమంత్రి పొంగూరు నారాయణ తెలిపాడు. ఆదివారం నగరంలోని 4, 7డివిజన్లలో బాబు ష్యూరిటీ-భవిష్యత్తుగ్యారెంటీ కార్యక్రమంలో నారాయణ పాల్గొన్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ, జనసేనల అధిష్టానం ఉమ్మడిగా ప్రకటించిన అభ్యర్ధుల జాబితాపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నాడు. నగరంలో ఏడివిజనుకి వెళ్ళినా టీడీపీకి అనూహ్యస్పందన వస్తోందన్నాడు. అరాచకపాలనను ఈ రాష్ట్రం నుంచి తరిమివేయాలనే ఆలోచనలో ప్రజలున్నారన్నాడు. వైసీపీ రౌడీపాలనతో ప్రజల్లో భయం ఏర్పడిపోయిందని తెలిపాడు. ప్రజలచేత ఎన్నుకోబడిన నేతల్లో పరిపాలనలేదని, రౌడీయిజంతో రాజ్యమే లుతున్నారని విమర్శించాడు. ఎవరైనా ఎదురుతిరిగి మాట్లాడితే అధికారులచేత వారి ఇళ్ళు పగలగొట్టించడమో, దుకాణాలు తొలగించడమో చేస్తున్నారని, ఇది మంచిపద్ధతి కాదని ఆయన చెప్పాడు. వైసీపీ పరిపాలనలో అధికారులను సైతం అవినీతిపరులుగా మార్చేసే దుర్మార్గపు పాలన సాగుతోందన్నాడు. 7వ డివిజనులో వేణు అనే వ్యక్తి చికెన్ దుకాణాన్ని హెల్త్ అధికారి తొలగించడం దారుణమన్నాడు. ఆ విషయం గురించి ఆ అధికారికి తాను ఫోనుచేస్తే ఫోను తియ్యలేదని, మరో ఫోను నుంచి ఫోన్‌చేస్తే ఫోను తీసి సార్‌ని అర్థం చేసుకోమని చెప్పడం వెనుక ఆంతర్యమేమిటన్నాడు. ఓటర్ల జాబితా విషయంలో మాత్రం తాను కఠినంగా వ్యవహరిస్తానన్నాడు. ఇప్పటివరకు ప్రచారం మాత్రమే చేశానని, అయితే ప్రస్తుతం టీడీపీ, జనసేన అధిష్టానం అభ్యర్ధుల ఖరారు చేయడంతో ఈ నియోజకవర్గం నుంచి బరిలో ఉన్న తనకు ఓటు వేయమని ప్రజలను ఆయన కోరాడు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడుదాం



**నెల్లూరు ఫిబ్రవరి 25, ప్రభాతవార్త-వైద్యం** వైసీపీ అధికారంలోకి వచ్చిననాటి నుంచి జగన్ పాలనతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న ఈ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో చరమగీతం పాడాలని భారతీయ జనతాపార్టీ రాష్ట్రమోర్చాల ఇన్‌చార్జ్ పుట్టేటి సురేంద్రరెడ్డి, కర్నాటి ఆంజనేయరెడ్డిలు పిలుపునిచ్చాడు. ఆదివారం నగరంలోని బీజేపీ నిర్వహిస్తున్న ప్రజాపోరుయాత్ర కార్యక్రమంలో భాగంగా చిల్డ్రన్స్‌పార్కు, బలిజిపాళెం, యలమవారిదిన్నె, బాలాజీనగర్ అన్నపూర్ణ అపార్టుమెంటు సెంటర్, మసీదుసెంటర్, పాలబూత్ సెంటర్లలో ఆయన పర్యటిస్తూ ప్రసంగించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దోపిడీ, అవినీతిలే లక్ష్యంగా వైసీపీ పాలన సాగిస్తోందని విమర్శించాడు. ఇసుక, సిలికా, మట్టి ఏదైనా సరే దోపిడీతో రాష్ట్రంలో ఉన్న ప్రకృతివనరులను అమ్మేస్తున్నారని ఆయన ఆరోపించాడు. అప్పుల్లో కూరుకుపోయిన రాష్ట్రాన్ని సంక్షేమాన్ని అందిస్తున్నామని చెపితే నమ్మేవారు ఎవరూ లేరన్నాడు. ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను జగన్ ఫోటోపెట్టి తాను ఇస్తున్నానని ప్రజలను మోసం చేస్తున్నాడన్నాడు. మోదీ పేదప్రజల ఆహార భద్రతకోసం ఒక్కొక్కరికి ఐదుకేజీల చొప్పున బియ్యాన్ని రెండుసార్లు ఉచితంగా అందించాల్సి ఉండగా, ఖర్చులు భరించలేక జగన్ ఫోటోతో ఒక్కసారే ఇస్తున్నాడని సురేంద్రరెడ్డి ఆరోపించాడు. ఈ ప్రభుత్వంలో ఉద్యోగుల్లో సైతం అభద్రతాభావం నెలకొందన్నాడు. కేవలం అవినీతిదారులకు మాత్రమే ఈ ప్రభుత్వం పనిచేస్తుందని మండిపడ్డాడు. నరేంద్రమోదీ నేతృత్వంలోని ప్రభుత్వానికి మరొక్కసారి మీ ఓటువేసి మద్దతు తెలిపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నమో గంగే కన్వీనర్ మిడతల రమేష్, జివిటి ప్రభాకర్, హర్షవర్ధన్, మింగా కిరణ్‌కుమార్, నరేష్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.